నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం
19-3-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

కొట్యాడలో యథేచ్ఛగా..
అక్రమ గ్రావెల్..
తవ్వకాలు..

లక్కవరపుకోట మార్చి,18, మేజర్ న్యూస్: మండలము లోని కొట్యాడ గ్రామం లో గల వివిధ ప్రభుత్వ చెరువుల్లోనుంచి అక్రమ గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి గ్రామాలలో కూటమి ప్రభుత్వము అధికారం లోకి వచ్చాక రోడ్ల నిర్మాణంపై ద్రుష్టి పెట్టడం వలన ఈ రోడ్ల ను ఏర్పాటు చేసేందుకు మొదట గ్రావెల్ %డ% మెటల్ రోడ్లు వేసేందుకు అధికార పార్టీ కి చెందిన వారు ఈ పనులు చేస్తుండడం తో వారికీ అనువుగా వున్నా చెరువుల్లో గ్రావెల్ తవ్వేస్తున్నారు మంగళ వారం కొట్యాడ రెవిన్యూ సర్వే నెంబర్ 132 లో గల నరసింహ సాగర్ చెరువులో గ్రావెల్ తవ్వడం పై గ్రామానికి చెందిన కొందరు రైతులు ఇలా ఇష్టము వచ్చినట్లు తవ్వి గోతులు పెట్టేస్తే చెరువులు నిండి ఆయకట్టుకు నీరు అందదు అని ఈ గోతుల్లో పడి పశువులు ప్రమాదాల పాలవుతున్నాయని కొన్ని మరణాలు కూడా ఈ గోతుల వలన జరుగు తున్నాయని ఎల్ కోట తహసీల్దార్కి పిర్యాదు చేయడం తో తహ సీల్దార్ ఆదేశానుసారం ఆర్ ఐ సన్యాసిరావు వి ఆర్ ఓ ప్రసాద్ లు చెరువు వద్దకు వెళ్లి తవ్వకాలను నిలుపుథల చేసారు ఈ సందర్భంగా అక్రమంగా గ్రావెల్ తవ్వకూడదు అని ఆలా తవ్వితే వాహనాలను సీజ్ చేస్తామని ఏ డి మైన్స్ దృష్టిలో పెట్టి బారీ ఫైన్ లు వేయించడం జరుగుతుంది అని హెచ్చరించారు ఏదైనా ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలి అని సూచించారు

(సూర్యప్రతినిధి-విశాఖపట్నం)

విశాఖ వైసీపీకి మరో బిగ్ షాక్ తగలనుంది. రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో వైసీపీ నుంచి గెలుపొందిన అనేక మంది ప్రజా ప్రతినిధులు ఆ పార్టీని వీడి కూటమి పార్టీలైన టీడీపీ, జనసేనల్లో చేరుతున్నారు. ఇప్పటికే విశాఖ నగర పాలక సంస్థకు చెందిన 12 మంది కార్పొరేటర్లు వైసీపీని వీడి కూటమి చెంతకు చేరగా, మరో 5గురు కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. చల్లా రజని, గేదెల లావణ్య, కెల్లా సునీత, భూపతిరాజు సుజాత, ముర్రు వాణి మంగళవారం టిడిపిలో చేరేందుకు సిద్ధమైనా.. అమరావతిలో ఎమ్మెల్యేల స్పోర్ట్స్ మీట్ కారణంగా.. సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బిజీ అవడంతో కార్పొరేటర్లు చేరే ముహూర్తం బుధవారానికి వాయిదా పడినట్టు సమాచారం. వీరితోపాటు మరో నలుగురు కూడా టిడిపిలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

విశాఖలో వైసీపీకి బిగ్ షాక్..!

- టీడీపీలో చేరేందుకు సిద్ధమైన మరో 5గురు కార్పొరేటర్లు
- సీఎం చంద్రబాబు నాయుడు బిజీ కారణంగా చేరిక నేటికీ వాయిదా!

..మిగతా 2లో

అసెంబ్లీ ప్రాంగణంలో
అరకు కాఫీ స్టాల్ ప్రారంభం

స్టాల్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో అరకు కాఫీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ,

..మిగతా 2లో

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ అజెండా
అమలు చేయాలి

ప్రత్యేక అధికారులు ప్రతి ఒక్కరు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలి
-జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్: ప్రత్యేక అధికారులు స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుకు ఒక గ్రామం చొప్పున దత్తతీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టం విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ

..మిగతా 2లో

చెరుకు తోటకు మంట పెట్టిన రైతు

వాస్తవ పరిస్థితులపై జేసీ జాహ్నవి విచారణ - జిల్లాలో చెరుకు రైతులను ఆదుకుంటామంటూ జిల్లా కలెక్టర్ ప్రకటన

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 18, మేజర్ న్యూస్: జిల్లాలో గల దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామానికి చెందిన రొంగల వెంకటరావుకు గల 80 సెంట్లతో చెరుకుతోట నిప్పుపెట్టుకున్న సంఘటనపై జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవిని సంఘటన స్థలంనకు వెళ్లి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సూచించారు. జాయింటు కలెక్టరు వెంటనే రెవిన్యూ, చక్కెక కర్మాగార అధికారులతో కలిసి సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి రైతుతో మాట్లాడారు. ఫ్యాక్టరీకి చెరకు తోలుటకు కూలీలు ఎక్కువరేటు డిమాండు చేసారనే కోపం, నిష్పృహ లో పంటకు నిప్పుపెట్టినట్లు రైతు తెలియజేసారు. జాయింటు కలెక్టరు రైతుకు జరిగిన పంట నష్టంపై నివేదిక అందజేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పంటను వెంటనే ఫ్యాక్టరీకి తరలించుటకు చర్యలు తీసుకోవాలని గోవాడ చక్కెర కర్మాగారం మేనేజింగు డైరెక్టరుకు ఆదేశించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫ్యాక్టరీ పరిధిలో గల చెరకు మొత్తం తీసుకోవడం జరుగుతుందని, 2600

..మిగతా 2లో

వివిధ రాజకీయ పార్టీలతో
డిఆర్ఓ ఎం. వెంకటేశ్వరరావు సమావేశం

శ్రీకాకుళం,మార్చి,18, మేజర్ న్యూస్: జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలతో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం జిల్లా ఎన్నికల అధికారి, ఎలక్ట్రోరల్ అధికారి స్థాయిలో ప్రతీ నెల నిర్వహించాల్సిన గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలుతో కలెక్టరేట్ లో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు నియామకాలు, పోలింగ్ బూతులకు సంబంధించి అంశాలపై చర్చించి పోలింగు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు, తదితర వాటిపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు, సలహాలను ఆయన స్వీకరించారు. ఈ సమావేశంలో తెలుగు దేశం పార్టీ నుండి పి.యం.జె బాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌదరి తేజేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నుండి ఆర్. శంకరరావు, కాంగ్రెస్ పార్టీ నుండి కెఎల్ఎస్ కుమారి, బిఎస్పీ నుండి ఎల్. సోమేశ్వరరావు, సిపిఎం నుండి ఎం. గోవర్ధనరావు, బిఎస్పీ ఎస్. మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంపదను కార్పొరేట్ వర్గాలకి
అప్పగించడానికే..

- 'ఆపరేషన్ కగార్'
- సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ప్రొఫెసర్ జి.హరగోపాల్

విశాఖపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్ 'ఆపరేషన్ కగార్' ముసుగులో ఆదివాసీలను తరిమేసి అటవీ సంపదను కార్పొరేట్ వర్గాలకి అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం వారికి రెడ్ కార్పెట్ వేసిందని హైదరాబాద్ కి చెందిన ప్రొఫెసర్ జి.హరగోపాల్ తెలిపారు. "ఆపరేషన్ కగార్" పేరుతో ఆదివాసీలపై సాగిస్తున్న దమనకాండను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం పౌర గ్రంథాలయంలో సదస్సు జరిగింది. దీనికి ముఖ్యవక్త గా హాజరైన హరగోపాల్ ప్రసంగిస్తూ ఆదివాసీలు దేశ మూలవాసులని, అనాదిగా వారు అటవీ ప్రాంతాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. నేడు వారి జీవనం అగమ్య గోచరంగా తయారైందని, కేంద్ర ప్రభుత్వం వివిధ కారణాలతో ఆదివాసీల పై అణిచివేత కొనసాగిస్తుందన్నారు. పోరాటాల ద్వారా ఆదివాసీలు సాధించుకున్న హక్కులను చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసివేసి, అటవీ ప్రాంతాల్లోని సంపద, గనులను కార్పొరేట్లకు అప్పగించాలని చూస్తుందని, అందులోని భాగంగానే ఆపరేషన్ కగార్ తీసుకువచ్చిందని తెలిపారు. స్వేచ్ఛ స్వతంత్ర కోసం, హక్కుల కోసం మరోసారి ఉద్యమంచాల్సిన అవసరం వచ్చిందన్నారు. రాజ్యాంగ అధికారానికి, పౌరులకు మధ్య ప్రశ్నల

..మిగతా 2లో

అసెంబ్లీ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం

(మొదటి పేజీ నుంచి)

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి , గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ , పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు రిబ్బన్ కట్ చేసి అరకు కాఫీ స్టాల్‌ను ప్రారంభించారు. అరకు ప్రాంతం నుంచి సేంద్రీయ విధానంలో ఉత్పత్తి చేసిన ఈ కాఫీ ప్రత్యేకమైన రుచిని కలిగి ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఇలాంటి ఉత్పత్తులను ప్రభుత్వ పరంగా మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు అరకు కాఫీని స్వయంగా అందజేశారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ అజెండా అమలు చేయాలి

(మొదటి పేజీ నుంచి)

మందిరంలో మండల స్థాయి సమన్వయ కమిటీలు, స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా అమలుపై నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మండల స్థాయి సమన్వయ కమిటీలు పనితీరును వేగవంతం చేయాలని తెలిపారు. కమిటీ సమావేశాలపై ప్రతి వారం సమీక్ష చేయాలని, నివేదికను అందజేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, గ్రామాలలో పరిశుభ్రతపై రానున్న మూడు వారాలలో ప్రత్యేక అధికారులు వారి పరిధిలో పర్యవేక్షణ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి అధికారి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా మార్చాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా అమలుకు కృషిచేయాలని తెలిపారు. అచ్చుతాపురం మండలం ఎం.జగన్నాధపురం గ్రామాన్ని జిల్లా కలెక్టరు దత్తత తీసుకున్నట్లు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా పై ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమం అమలుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేదం పూర్తిగా అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగ నిషేదం ఇంటి నుండే ప్రారంభించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, కె ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

చెరుకు తోటకు మంట పెట్టిన రైతు

(మొదటి పేజీ నుంచి)

ఎకరాలలో గల చెరకు క్రషింగు సుమారు రెండువారాలలో పూర్తిచేయడంతుందని తెలిపారు. చెరకు బకాయిలు చెల్లింపుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చక్కెర నిల్వలు విక్రయించి బకాయిలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

అటవీ సంపదను కార్పొరేట్ వర్గాలకి అప్పగించడానికే..

(మొదటి పేజీ నుంచి)

ద్వారా నిరంతరం ఘర్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే ప్రజల పైపు పని చేసే వారిపై నిర్బంధం ప్రయోగిస్తుంటారని, చివరకు ఈ తరహా మీటింగ్లు కూడా కార్పొరేట్ పాసిజంలో జరక్కుండా చేయాలని రాజ్యం చూస్తూ ఉంటుందన్నారు. మానవీయ ప్రజాస్వామ్య అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సుకు అధ్యక్షత వహించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ ఇండియా కాలంలోనే ఆదివాసీలు తమ హక్కుల కోసం ఉద్యమించారని గుర్తు చేశారు. మరల ఆ తరహా పోరాటాలు చేయవలసిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. ప్రజలను సమీకరించడానికి ఆనాడు ముంబైలో బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను ప్రారంభించారని, అది నేడు మతం పేరుతో వెర్రి తలలు వేస్తుందన్నారు. ఆదివాసీల మనుగడ సాగుతానే ప్రజాస్వామ్య వాతావరణం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మావోయిస్టులను అంతం చేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీలను అంతం చేసి, అటవీ సంపదను అంబానీ ఆదాన్ని కార్పొరేట్లకు మోడీ అప్ప చెప్పడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల హక్కుల కోసం, పరిరక్షణ ఉద్యమాలకు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించి, ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న విద్వాంసాన్ని ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక కన్వీనర్ వి.ఎస్. కృష్ణ, పర్యావరణ వేత్త, గంజి వరపు శ్రీనివాస్, ఆదివాసి హక్కుల నేత రామారావు దొర తదితరులు సదస్సులో ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పైడిరాజు, హెచ్ఎర్ఎఫ్ ప్రతినిధి అనురాధ, ఇతర ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో వైసీపీకి బిగ్ షాక్..!

(మొదటి పేజీ నుంచి)

కాగా, గత ఎన్నికల్లో టీడీపీ నుంచి 29 మంది మాత్రమే కార్పొరేటర్లుగా గెలవగా, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నుంచి 11 మంది నేరుగా టీడీపీలో చేరారు. జనసేన పార్టీకి ముగ్గురు కార్పొరేటర్లు ఉండగా, వైసీపీ, స్వతంత్రులుగా గెలిచిన ఇద్దరు, వైసీపీ నుంచి వెలిసిన ముగ్గురు జనసేన పార్టీలో చేరారు. బీజేపీ నుంచి ఒక కార్పొరేటర్ గెలవగా, ఇటీవల వైసీపీ నుంచి మరొకరు ఆ పార్టీలో చేరారు. దీంతో కూటమి బలం 52కి చేరింది. ఈ రోజు మరో 9 మంది టీడీపీలోకి రానుండటంతో కూటమి బలం 61కి చేరుతుంది. మొత్తం 98 కార్పొరేటర్ స్థానాలు ఉన్న విశాఖ నగరంలో ప్రస్తుతం 97 మంది ఉన్నారు. గత ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలిచిన వంశీకృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్యేగా ఎన్నిక అవ్వడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. జీవీఎంసీ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు అవసరమైన దాని కంటే ఎక్కువమంది కార్పొరేటర్లు కూటమిలోకి చేరనుండడంతో బుధవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రస్తావించిన తీరు ప్రశంసనీయం

వంశీకి కృతజ్ఞతలు తెలియజేసిన డా. మహమ్మద్ సాధిక్

విశాఖపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్

విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలపై ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రస్తావించిన తీరు గొప్ప ప్రశంసనీయంగా ఉందని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మాజీ సభ్యులు, 39వ వార్డు కార్పొరేటర్ డా. మొహమ్మద్ సాధిక్ కొనియాడారు. విశాఖ ప్రజలు, ప్లాంట్ కార్మికుల తరపున ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ ఉక్కు కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆర్థిక, భావోద్వేగ అడుగుజాడ అని వివరించారు. ఈ ప్లాంట్ కోసం అమృతరావు, తెన్నేటి విశ్వనాథం వంటి అనేక మహానుభావులు చేసిన త్యాగాలు మరువలేనివని, వారి కలను కాపాడేందుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీలో గళమెత్తడం అభినందనీయమన్నారు. "విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టమైన అవగాహన, తన ప్రాంతానికి న్యాయం చేయాలనే పట్టుదల, ప్రజా ప్రయోజనాలను కాపాడే విధంగా అసెంబ్లీలో గట్టిగా పోరాడిన తీరు ప్రశంసనీయమని డా. సాధిక్ వివరించారు. స్టీల్ ప్లాంట్ సమస్యను ప్రాధాన్యతతో ప్రస్తావిస్తూ, దీనికి ప్రధాన కారణాలను కచ్చితంగా ఉద్ఘాటించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థిరమైన వైఖరి వల్లే స్టీల్ ప్లాంట్ అంశం అసెంబ్లీలో తీవ్ర చర్చకు దారి తీసిందని, తద్వారా ప్రభుత్వాన్ని మరింత కదిలించే అవకాశం లభించిందన్నారు. ఆయన కృషి, నిబద్ధత చూస్తుంటే స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై ప్రజలకు విశ్వాసం కలుగుతోందని, తద్వారా స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారానికి మరింత దారితీసేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవానికి తీసుకుంటున్న చర్యలను సమర్థిస్తూ, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్‌ను తిరిగి ఆదుకునేందుకు విద్యుత్తు, మాంగనీస్ వంటి సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, కేంద్రం ఐరన్ ఓర్, కుకింగ్ కొల్ వంటి కీలక ముడిసరుకుల సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్లాంట్ మనుగడ కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, ప్రజలు ఐక్యంగా నిలబడాలని డా. సాదిక్ గారు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను ప్రాముఖ్యతతో తీసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని, స్టీల్ ప్లాంట్‌ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా మహమ్మద్ సాదిక్ కోరారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ఆనందపురం మార్చ్ 18 మేజర్ న్యూస్

బిసి కార్పొరేషన్ ల ద్వారా రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆనందపురం ఎంపీడీవో డాక్టర్ వి .జానకి పేర్కొన్నారు. బి.సి. కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి కల్పన లో భాగముగా వివిధ కులములలో అర్హత కల్గిన లబ్దిదారులకు చంద్రన్న స్వయం ఉపాధి పథకం, 2025 లో ఆర్థిక సహాయం కల్పించుటకు గాను అర్హత కలిగిన లబ్దిదారులు "ఆన్-లైన్ (ఏ పీ ఓ బి ఎం ఎస్)" ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా బి.సి. సర్వీసెస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ విశాఖపట్నం వారి ద్వారా అమలు చేయు చంద్రన్న స్వయం ఉపాధి పథకం, 2025 ద్వారా అర్హత కలిగిన వెనుకబడిన తరగతుల లబ్దిదారులకు స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక సహాయ కల్పన చేయుటకు 50% సబ్సిడీ 50% బ్యాంకు లోను గాను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయ పరిధిలో. వెనుకబడిన తరగతులలో వివిధ కులములకు టార్గెట్లు నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. అర్హత కలిగిన లబ్దిదారులు ఈ క్రింది చూపిన స్వయం ఉపాధి రంగాలలో అర్హత మేరకు సచివాలయములలో దరఖాస్తు చేసుకొనవలెను.అందరు పంచాయితీ కార్యదర్శులకు పంపుతూ మీ గ్రామ పంచాయితీ, గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న లబ్దిదారులకు మీ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా తగు అవగాహన కల్పించి అర్హత కలిగిన లబ్దిదారులను దరఖాస్తు చేసుకునే విధముగా ప్రోత్సహించాలన్నారు బీసీ కార్పొరేషన్ ఈడబ్ల్యూఎస్16, బిసి ఫార్మసీ 3, ఈడబ్ల్యూఎస్ ఫార్మసీ 3, చంద్రన్న స్వయం ఉపాధి స్కీం (కాపు) 15 యూనిట్స్ పెట్టుటకు టార్గెట్స్ నిర్ణయించడమైనది. ఈనెల 22 లోపు దరకాస్తులను ఆయా సచివాలయంలలో సమర్పించవలసి ఉంటుంది. వివరాలకు సచివాలయంను సంప్రదించ వలసినది గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ వి జానకి తెలిపారు

ట్రాఫిక్ రద్దీ సమయాల్లో భారీ వాహనాలును నియంత్రించాలి

-పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్

పరవాడ మార్చి 18 మేజర్ న్యూస్

ఉదయం సాయంత్రం ట్రాఫిక్ రద్దీ సమయాల్లో ఎన్టిపిసి సింహాద్రి హిందూజ ఫార్మా పరిశ్రమ యొక్క భారీ వాహనాలు రహదారిపై రాకుండా నియంత్రించాలని అంటూ పరవాడ సబ్ డివిజన్ పరిధిలో గల ఎన్టిపిసి ఫార్మాసిటీ పరిశ్రమల యాజమాన్యాల వాహనాల ప్రతినిధులతో స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం రాత్రి బీఎస్పీ విష్ణు స్వరూప్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో డిఎస్పి విష్ణు స్వరూప్ మాట్లాడుతూ ప్రధానంగా, హిందుజా మరియు ఎన్టిపిసి డైక్ మధ్య పని చేసే ఫ్లై యాష్ మరియు కొల్ రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు ఉదయం 07:30 గంటల నుండి 09:30 గంటల వరకు, సాయంత్రం 17:00 గంటల నుండి 19:30 గంటల వరకు నిర్దిష్టమైన సమయాలను కఠినంగా పాటించాలని ముఖ్యంగా, ఈ సమయాలలో లంకెలపాలెం జంక్షన్‌ను చేరకుండా, లేదా దాటకుండా ఉండాలని స్పష్టంగా చూడాలని సూచించారు. లారీల లో పరిమితికి మించిన లోడ్ లు వేయకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గించకుండా పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఒక వేళ నిబంధనలు అతిక్రమించిన యెడల వారిపై చట్ట ప్రకారం తీసుకొని చర్యలకు వారు బాధ్యత వహిస్తారని హెచ్చరించారు.ఈ సమావేశం లో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ విష్ణు స్వరూప్ సిఐ ఆర్ మల్లికార్జునరావు ఎస్సై బి కృష్ణారావు, పలు ట్రాన్స్పోర్ట్ యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై గ్రామీణ వైద్యులు అవగాహన

ఆనందపురం మార్చ్ 18 మేజర్ న్యూస్

ఆర్.ఎం.పి ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వేములవలస కూడలి కేఎస్ఆర్ హెూటల్ నందు. గొంతు , ప్రో స్టేట్ క్యాన్సర్ల కు సంభవించే పరిస్థితులను, హెచ్. సి. జి .క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు.డాక్టర్వి .వి ఎన్. శరత్ చందు, డాక్టర్. కె .ఫణి శేఖర్ లు గ్రామీణ వైద్యులకు తెలియజేసారు.60 ఏళ్ల పైబడి మగ వారికి తరచూ మూత్ర విసర్జనలో మంట, తక్కువ విసర్జన, నొప్పి ఉంటే ,వారు డాక్టర్తో తనికి చేయించాలని తెలిపారు, ఫణి శేఖర్ రేడియేషన్ అంకాలజీ మాట్లాడుతూ,స్త్రీలలో వక్షోజములలో గడ్డలు కనిపించిన, 40 ఏళ్ల పైబడిన వారికి తరచు రక్త శ్రావణం జరిగిన వెంటనే డాక్టర్ సంప్రదించాలని కోరారు. వీటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల వ్యవస్థాపద్యక్షులు జంగం జోషి, విశాఖ జిల్లా అధ్యక్షులు. ఆకుల శ్రీనివాసరావు, రిటైర్డ్ పారామెడికల్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, స్థానిక ఆర్ఎంపి నాయకులు సుధాకర్ రెడ్డి, కె.ఎన్.రావు ,కనకారావు, కోటేశ్వరరావు, రఘు, వినోద్, జగదీష్ ,రాలి అప్పారావు, పోరాడ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కోరాడ లక్ష్మణరావు ఏకగ్రీవం

పద్మనాభం, మార్చి 18, మేజర్ న్యూస్ :

సంస్థాగతంగా ప్రతి గ్రామంలోనూ వైయస్సార్ పార్టీని అభివృద్ధి చేస్తామని, అందుకు పటిష్టమైన పార్టీ కమిటీలను నియమిస్తామని భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ సంస్థాగత అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడిగా కోరాడ పంచాయతీకి చెందిన కోరాడ లక్ష్మణరావు మళ్లీ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక పద్మనాభం మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్ష పదవికి లక్ష్మణరావు పేరును ఎంపీపీ కంటుబోతు రాంబాబు ప్రతిపాదించగా కార్యకర్తలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. మళ్లీ కోరాడ లక్ష్మణరావు మండల పార్టీ అధ్యక్ష పదవి కి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై పార్టీ కార్యకర్తలంతా హర్షం వ్యక్తం చేశారు. తనను తిరిగి వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి, భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు కి పార్టీకి, కార్యకర్తలకు రుణపడి ఉంటారని, అందరిని సమన్వయ పరిచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కోరాడ లక్ష్మణరావు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నికైన కోరాడ లక్ష్మణరావు ను భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యకర్తలంతా దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండలం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు బుగత సత్యనారాయణ, పార్టీ మండల నాయకులు జివివి మురళి రాజు, సిరుగుడి ఆది బాబు, సుంకర బంగారప్పుడు, ఈర్లే ఈశ్వరరావు,బి సన్యాసినాయుడు మాస్టారు, గంధవరం, పాంద్రంగి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పల్లి గోవింద్, అంజూరి అప్పారావు, అనంతవరం పంచాయతీ వైస్ సర్పంచ్ కిలపర్తి సత్యనారాయణ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కేవైసీ నమోదు కాని వినియోగదారులకు ఏప్రిల్ నెల రేషన్ కట్

కల్పించామని తాసిల్దార్ వివరించారు

రావికమతం మార్చి 18 మేజర్ న్యూస్ :

ఈకే వైసీ నమోదు కానీ వినియోగదారులకు ఏప్రిల్ నెల నుంచి రేషన్ ఇవ్వమని తాసిల్దార్ బి. వెంకటరమణ తెలిపారు. మండలంలో 22 వేల 437 రేషన్ కార్డు లు ఉన్నాయన్నారు. వీరిలో ఎక్కువమంది ఆన్లైన్లో ఈ కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) నమోదు కాలేదన్నారు. అటువంటి వారి జాబితాను రేషన్ దుకాణాలలో అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఈనెల 31 లోగా రేషన్ డీలర్లను సంప్రదించి ఈ కేవైసీ నమోదు కాని వారు తక్షణం డీలర్ల వద్ద నమోదు అయ్యే సౌకర్యం

ఎమ్మెల్యేల క్రికెట్ లో అచ్చన్న - నాదెండ్ల టీం ల హెూరాహెూరీ పోటీ.

- ఒత్తిళ్ళ నుంచి కాస్త ఉపశమనం ఈ క్రీడా సంబరం.- మంత్రి అచ్చం నాయుడు.

శ్రీకాకుళం మార్చి 18 మేజర్ న్యూస్:

కొత్త ఉత్సాహంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, క్రీడా స్ఫూర్తి చాటినవైనం ఎమ్మెల్యేల క్రికెట్ మ్యాచ్లో నువ్వా నేనా అని నాదెండ్ల టీంతోతలపడిన అచ్చెన్నాయుడు టీం మనోల్లాసం ఇచ్చేవిధంగా మ్యాచ్ ఉందని కితాబు,నిత్యం ఒత్తిళ్ల నుంచి కాస్త ఉపశమనం ప్రారంభం అయిన శాసన సభ్యుల క్రీడలు,సందడి వాతావరణం లో విజయవాడ మున్సిపల్ స్టేడియం.శాసన సభ, మండలి సభ్యులలో కొత్త ఉత్సాహం నింపేందుకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు చొరవతో బడ్జెట్ సమావేశాలలో భాగంగా పలు క్రీడల నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గతంలో ఇటువంటి మంచి సంప్రదాయం ఉండేదని, మళ్లీ ఇన్నాళ్లకు ఇటువంటి సంప్రదాయాన్ని తెరపైకి తీసుకుని రావడం అందుకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు, అధినేత నారా చంద్రబాబు నాయుడు చొరవ చూపడం సంతోషదాయకం అని అన్నారు. స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో అచ్చెన్నాయుడు టీం, నాదెండ్ల టీం క్రికెట్ లో నువ్వా నేనా అన్న విధంగా తలపడ్డాయి. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు తన కాలేజీ రోజులను తల్చుకుని తోటి సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. ఇతర శాసనసభ్యుల చలోక్తులతో ఇక్కడి ప్రాంగణంలో నవ్వులు వెల్లివిరిశాయి. ప్రతి రోజూ ఒత్తిళ్లతో సతమతం అయ్యే తమకు ఇటువంటి క్రీడా పోటీలు మనోల్లాసం కలిగించడంతో పాటు క్రీడా స్ఫూర్తి చాటేందుకు ఉపయోగపడతాయని, గెలుపు ఓటములు ఎలా ఉన్నా వివిధ ప్రాంతాల సభ్యుల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొనడం ఖాయం అని అన్నారు. త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీల్లో సైతం పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్ లో విమెన్ టీం నెగ్గింది. వీరందరినీ మంత్రి అచ్చెన్నాయుడు ఎంతగానో ఉత్సాహపరిచారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ వ్యాయామం తప్పని సరి అని, ఎంత బిజీ షెడ్యూల్స్ ఉన్నా .. వ్యాయామం చేయడం మానుకోకూడదని, మానసికంగా దృఢంగా ఉండడం, శారీరకంగా దృఢంగా ఉండడం అన్నవి ఓ ప్రజా ప్రతినిధికి ఎంతో అవసరం అని అభిప్రాయపడ్డారు. మూడు రోజుల పాటూ సాగే ఈ పోటీలలో అంతా పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. కొత్త తరంతో పోటీ పడి వివిధ క్రీడాంశాలలో పాల్గొనడం కూడా తనకు ఓ మంచి అనుభవం అని మంత్రి వర్యులు అన్నారు.

ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్.

అనకాపల్లి ప్రతినిధి , మార్చి 18, మేజర్ న్యూస్:

ఢిల్లీ లో మంగళవారం పార్లమెంటు భవనం లో ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బాత్రూహరి మహాతబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫైనాన్స్ కమిటీ మెంబెర్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో వియత్నం దేశ ముఖ్య ప్రతినిధులతో కలిసి పలు అంశాల మీద కమిటీ సభ్యులు తో సుదీర్ఘింగా చర్చించారని ఎంపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

ఈ గవర్నెన్స్ పై శాసనసభ్యులకు శిక్షణ ఇవ్వాలి

-శాసనసభలోమాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 18, మేజర్ న్యూస్:

టెక్నాలజీతో కూడిన గవర్నెన్స్ అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ శాసనసభ్యులకు కూడా ఈ గవర్నెన్స్ టెక్నాలజీలో తగిన శిక్షణ అందించాలని మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. మంగళవారం కొణతాల శాసనసభలో మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ, సివిల్ సప్లైస్ లో కూడా టెక్నాలజీని ఉపయోగించాలని సూచన అలాగే ఎథికల్ హ్యాకింగ్ , శాసనసభ్యులకు నేర్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. .

ప్రమాదాల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి వెంటనే తెలియజేయాలి.

- రసాయన పరిశ్రమలలో రక్షణ వ్యవస్థలను నిత్యం పర్యవేక్షణ చేయాలి -జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 18, మేజర్ న్యూస్:

రశాయన కర్మాగారాలలోపల, వెలుపల కూడా రక్షణ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు మరియు జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ చైర్మన్ విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్యాక్టరీలలో ఏర్పాటుచేసిన రక్షణ వ్యవస్థల గూర్చి సమీక్షచేసారు. ప్యాక్టరీ లోపల, వెలుపల కూడా రసాయనాలు లీకేజీలను గుర్తించే సెన్సార్లను అమర్చాలని తెలిపారు. ప్యాక్టరీలలో అమర్చిన రక్షణ పరికరాలకు జాతీయ సెఫ్ట్ కొన్సిల్ ఆమోదం ఉండాలని తెలిపారు. ప్యాక్టరీ వెలుపల ప్రమాదాలకు సంబంధించిన రక్షణ వ్యవస్థల నివేదకలను 20 రోజులలో అందజేయాలని తెలిపారు. కంపెనీలలో శిక్షణ పొందిన కార్మికులనే నియమించుకోవాలన్నారు. జిల్లాలో గల 120 రసాయ

ఎంఎస్ఎంఈల సాధికారతపై నేడు విశాఖలో సదస్సు

విశాఖపట్టణం, మార్చి 18 :

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సాధికారత దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 19వ తేదీన విశాఖపట్టణం నోవోటెల్ హోటల్ వేదికగా సీఐఐ సహకారంతో ఏపీ ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్, నీతి ఆయోగ్ సంయుక్తంగా "ఎగుమతి ఆధారిత వృద్ధి – ఆవిష్కరణల కోసం ఎంఎస్ఎంఈలను సాధికారపరచడం" అనే అంశంపై ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించనుంది. ఈ మేరకు స్థానిక అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేస్తూ ఎంఎస్ఎంఈ సీఈవో లేఖ రాశారు. వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ కార్యదర్శి (పరిశ్రమలు, వాణిజ్యం) ఎన్. యువరాజ్, ఇతర ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. సుమారు 250-300 మంది ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులు, ఔత్సాహికులు పాల్గొంటారని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పక్కా ఏర్పాట్లు చేయాలని, సమన్వయ లోపం రాకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పేర్కొంటూ జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

కొత్తూరు మండల వైసీపీకి షాక్

-కొత్తూరు, పారాపురం సర్పంచ్ ప్రతినిధులు దేశంలో చేరిక.-ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమక్షంలో చేరిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భర్త గోగుల వర ప్రసాద రావు నాయుడు -మండలంలో వైసీపీ కి కోలుకోని దెబ్బ.

కొత్తూరు మార్చి 18(మేజర్ న్యూస్)

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి కోలుకో లేనివిధంగా గట్టి దెబ్బ తగిలింది.మండల కేంద్రమైన కొత్తూరు పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, పారాపురం సర్పంచ్ దగ్గర బంధువులు కోపరేటివ్ సొసైటీ మాజీ డైరక్టర్ కుంచాల నూకరాజు, ఆయన సోదరుడు కుంచాల చిన్నారావు, సర్పంచ్ ప్రతినిధి కుంచాల తవిటినాయుడు వైసీపీ ని వీడి విజయవాడ లో ఎమ్మెల్యే గోవిందరావు సమక్షంలో దేశం పార్టీ లో చేరారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతినిధి గోగుల వర ప్రసాద రావు నాయుడ్ని ఎమ్మెల్యేగోవింద రావు పార్టీ కండువా సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. వీరి తో సహా వారి అనుచరులను కూడ పార్టీ లోనికి ఆహ్వానించారు. పాతపట్నం లో రెడ్డి శాంతి పరాజయం పాలైన తర్వాత ఆమెకు పార్టీ కార్యకలాపాలకు దూరగా ఉంటూ వస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియంతృత్వ పోకడలకు విసిగి పార్టీని వీడాల్సి వచ్చిందని వారు తెలియ జేశారు. మండలంలో కొత్తూరు, పారాపురం పంచాయితీ సర్పంచ్ లు పలువురు నేతలు దేశం పార్టీ లో చేరడం ఈ రెండు గ్రామాల్లో పార్టీ ఉనికి కోల్పోయి నట్లైంది.పాతపట్నం నియోజక వర్గం లో వైసీపీ పరాజయం పాలైన తర్వాత వైసీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాద రావు వైసీపీ కి దూరంగా ఉంటున్నారు. సారిపల్లి కుటుంబీ కులు వైసీపీ లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే సారిపల్లి వైసీపీ వీడుతారని ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఐతే కొత్తూరు, పారాపురం సర్పంచ్ లు తదితర నేతలు దేశం పార్టీలో చేర్పించడం లో మండల దేశం పార్టీలో ఒక వర్గం కృషి చేసినట్లు తెలిసింది. ఈ చేరిక లో పారాపురం పంచాయితీ వార్డు మెంబర్లు నారాయణరావు, కోమనాపల్లి హేమంత్,మూకళ్ళ జనార్ధన,కొల్లి శంకరరావు పార్టీ లో చేరారు. విజయవాడ లో జరిగిన కార్యక్రమంలో మాతల గాంధీ , ఆగతముడి అరుణ్ కుమార్, ఆగతముడి మాధవరావు, టోంపల తిరుపతి రావు,చింతాడ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మూడు నామినేషన్లు

ఆమదాలవలస, మార్చి 18, మేజర్ న్యూస్

ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మూడు నామినేషన్ పత్రాలు వచ్చినట్లు ఎన్నికల అధికారి సాధు ధనుంజయరావు తెలిపారు. నామినేషన్ వేయడానికి మంగళవారం చివరి రోజు కావడంతో అధ్యక్ష పదవికి పీవీ నరసింహులు, చింతాడ సత్యనారాయణ, కణితి విజయలక్ష్మి భాయ్ నామినేషన్లు దాఖలు చేశారు. కార్యదర్శిగా బాగాది గోవిందరాజులు, వైస్ ప్రెసిడెంట్ గా బి.లక్ష్మణరావు, జాయింట్ కార్యదర్శిగా బొడ్డేపల్లి మోహనరావు, కూన గణపతిరావు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి ధనుంజయరావు తెలిపారు. ఈ కార్యవర్గంలో కార్యదర్శి పదవి ఏకీగ్రీవం, అలాగే వైస్ ప్రెసిడెంట్ బి. లక్ష్మణరావు ఏకీగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీటికి ఈనెల 27న ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల అధికారి ధనుంజయరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కింతలి తినాధరావు, తమ్మినేని అన్నమనాయుడు, కె.వి.రమణమూర్తి, హనుమంతు అచ్చంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మహర్తాపురం లో పర్యటించిన సిరిపురం.

కొత్తూరు మార్చి 18(మేజర్ న్యూస్)

పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం మహర్తా పురం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మంగళవారం పర్యటించారు. ఆయన కు గ్రామస్తులు స్వాగతం పలికారు. గ్రామంలో అభయాంజనేయ దేవాలయాన్ని సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రేగాన వారి రజస్వల కార్యక్రమం లో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. గ్రామంలో గల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఏమైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీయిచ్చారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఆయన వెంట లోతుగెడ్డ ఆనందరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, వసప సర్పంచ్ ఒలు రౌతు ఆఫీసు, మహర్తా పురం సర్పంచ్ నాసు బాలకృష్ణ,ఎండు మాస్టర్, అందవరం వెంకటరమణ,పల్ల అప్పలరాజు, జాన్ కటారీ,తోయిక ఆనంద, సవర నాగేశ్వర రావు,పొగిరి గోపాల్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

ఆమదాలవలస రూరల్, మార్చి 18, మేజర్ న్యూస్

ఆమదాలవలస నియోజవర్గంలో వివిధ వర్గాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను ఆమదాలవలస ఎమ్మెల్యే సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల మంగళవారం పంపిణీ చేశారు. ఆముదాలవలస మున్సిపాలిటీ మన్నయ్యపేట గ్రామానికి చెందిన పేడాడ శిరీష కుటుంబానికి 25 వేలు, ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యులపేటకు చెందిన లక్ష్మీ కుటుంబానికి 70 వేలు, బూర్జ మండలం ఉప్పపేటకు చెందిన బొల్లు సూరిబాబు కుటుంబానికి 92 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, శ్రీనివాసాచార్యులపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసుని చక్ర తీర్థ స్నానల్లో పాల్గొన్న లోతుగెడ్డ.

కొత్తూరు మార్చి 18(మేజర్ న్యూస్)

వెంకటేశ్వర స్వామి చక్ర తీర్థ స్నానాల్లో దేశం నేత మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు మంగళవారం పాల్గొన్నారు.స్వామి వారి వార్షికోత్సవం వేడుకలు కొత్తూరు దేవాలయం లో ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు, కళ్యాణం,పూర్ణహుతి చక్ర తీర్థ స్నానాల్లో పాల్గొన్నారు.స్వామి వారిని పుర వీధుల్లో నిర్ణయం నిర్వహించిన ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు.స్వామి తీర్థ ప్రసాదాల కార్యక్రమం లో లోతుగెడ్డ తాతబాబు,రేగేటి కన్నయ్య స్వామీ, కోయిలాపు సంజీవరావు, వంజ రాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలు పెంపొందించడమే లక్ష్యంగా ఫారం ఫండ్ నిర్మాణాలు

-ఉపాధి హామీలో రైతుల పొలాల్లో ఫారం ఫండ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత -మక్కువ మండలంలో ఇప్పటికే పూర్తి చేసుకున్న 98 ఫారం ఫండ్ పనులు-నిర్మాణ దశలో మరో 104 ఫారం ఫండ్ల -ఫారం ఫండ్ నిర్మాణాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు

మక్కువ , మార్చి 18 , మేజర్ న్యూస్ :-

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనస్థితిగతులు మెరుగుపరచడంలో ఎంతో దోహదపడుతుంది. అంతేకాకుండా రైతాంగం తమ పొలాలను అభివృద్ధి పరుచుకోవడాని కూడా మరింత చేయోతను అందిస్తుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు వరప్రదాయనిగా పిలవబడుతున్న ఎన్ఆర్జిఎస్ నేడు చేపడుతున్న పనోపనుల్లో ప్రధానంగా ఫారం ఫండ్ పనులు వ్యవసాయ రైతన్నకి ఎంతో ప్రయోజన కారిగా నిలుస్తున్నాయని చెప్పవచ్చును. ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో చేపడుతున్న ఫారం ఫండు నిర్మాణాలు ద్వారా ప్రతి నీటి బొట్టును వడిసి పట్టి తద్వారా నీటి నిల్వలు చేసి , భూగర్భ జలాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లాలో ఫారం ఫండ్ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో ఫారం ఫండ్ పనులు చేపడుతున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలంలో మండల అభివృద్ధి అధికారి డిడి స్వరూపురాణి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శంబంగి ఈశ్వరమ్మ , ఈసీ వెంకటలక్ష్మి ల నిరంతర పర్యవేక్షణలో మండలంలో గల అన్ని పంచాయితీల్లో ఫారం ఫండ్ నిర్మాణాలకు ప్రత్యేక దృష్టి సాధించారు. అధికారుల సూచనల మేరకు టెక్నికల్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లకు తగు సూచనలు సలహాలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించిన నియమిత కొలతల ప్రకారం పక్కాగా పనులు జరిపిస్తు , వేతన దారులకు సరాసరి వేతనం అందించే విధంగా నిరంతర శ్రమిస్తున్నారనే చెప్పాలి. ఇందులో భాగంగా మక్కువ మండలంలో 459 ఫారం ఫండ్ లు మంజూరు చేయడం జరిగింది. ఇందులో ఇంతవరకు 98 ఫారం ఫండ్ పనులు సంబంధిత రైతులు పొలాల్లో ఉపాధి హామీ పథకం వేతనం దారులు తవ్వకాలు పూర్తి చేసుకోవడం జరిగింది. మరో 104 ఫారం ఫండ్ లు నిర్మాణం దశలో ఉన్నాయి. ఇవి కూడా మరికొన్ని రోజుల్లో పూర్తి చేసుకోనున్నాయి. భూగర్భ జలాలు పెంపొందించడమే లక్ష్యంగా చేపడుతున్న ఫారం ఫండ్ నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా ఫారం ఫండ్ తవ్వకాల వల్ల , ఫారం ఫండ్ లో వర్షపు నీరు నిల్వలు వల్ల భూగర్భ జలాలు మరింత పెంపొంది రైతుల బోరుబావుల్లో నీరు సమృద్ధిగా ఉంటుంది. తద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని రైతంగం ఫారం ఫండ్ నిర్మాణాలపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా.. ప్రభుత్వం చేపడుతున్న ఫారం ఫండ్ నిర్మాణాలు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పక తప్పదు..! తమ పొలాల్లో ఫారం ఫండ్ నిర్మాణాలకు రైతులు ముందుకు రావాలని ఉపాధి హామీ అధికారులు కోరుతున్నారు.

శక్తి యాప్ పై పాలకొండ ఆర్టిసి కాంప్లెక్స్ లో అవగాహన కల్పిస్తున్న శక్తి టీమ్ 3 సభ్యులు..

పాలకొండ, మేజర్ న్యూస్

ఆర్టీసీ కాంప్లెక్స్ లో శక్తి యాప్ పై అవగాహన పాలకొండ శక్తి 3 టీమ్ అవగాహన కల్పించారు.. కూటమి ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు 11 రకాల సేవలు పొందవచ్చని ప్రతి ఒక్కరు ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు శక్తి యాప్లో %ఊ% ద్వారా పలు సేవలు పొందవచ్చని , ఇందులో డయల్ 100,112 కాల్ చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ యాప్ లో పలు సేవలు అందుబాటులో ఉన్నాయని, గివ్ ఏ కంప్లైంట్, రిపోర్ట్ మిస్సింగ్ చిల్డ్రెన్, నైట్ షెల్టర్, రిపోర్ట్ ఇల్లీగల్ యాక్టివిటీస్, సేఫ్ ట్రావెల్, వాట్సాప్ గవర్నెన్స్, పోలీస్ కాంటాక్ట్, ఎమర్జెన్సీ కాంటాక్ట్స్, నియర్ బై పోలీస్ స్టేషన్,పాత సేవలతో పాటు కొత్త సేవలు కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.. ఈ టీంలో ఒక ఏ ఎస్ ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, ఇంకో ఇద్దరు మహిళ కానిస్టేబుల్స్ అందుబాటులో ఉంటారని తెలిపారు..

"అమ్మ " దర్శనానికి పోటెత్తిన భక్తజనం

-భక్తులతో కిటకిలాడిన వనం గుడి , చదురు గుడులు-వనం గుడి వద్ద వేప చెట్టుకు ప్రత్యేక పూజలు -ఎనిమిదో వారం కూడా తరగని జనం

మక్కువ, మార్చి 18, మేజర్ న్యూస్:-

ఉత్తరాంధ్రల కల్పవల్లి , గిరిజనుల ఆరాధ్య దైవం , శంబర గ్రామ ప్రజల కొంగుబంగారమైన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా ఎనిమిదో వారం పురస్కరించుకొని మంగళ వారంనాడు వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర గడిచి ఎనిమిది వారాలు కావస్తున్న , అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఇంకా తగ్గలేదు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సుదీర్ఘ ప్రాంతాల నుండి బంధుమిత్ర, కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులవుతున్నారు. చదరు గుడి సమీపంలో గల పవిత్ర గోముఖీ నదిలో ప్రత్యేక స్నానమాచరించి అమ్మవారి దర్శనానికి భక్తుల కొలువు తీరుతున్నారు. ఎనిమిదో వారాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి తమ సిబ్బందితో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని వనం గుడి వద్ద , చదువు గుడి వద్ద టెంట్లును ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. భక్తులకు కావలసిన ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. వనం గుడి వేప చెట్టు వద్ద అమ్మవారి ప్రతిరూపంగా కొలిచే వేప చెట్టుకు భక్తుల ప్రత్యేక పూజలు సమర్పించారు. ఎనిదో వారం సందర్భంగా మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తమ సిబ్బందితో ఏ విధమైన ఆవాంచనీయమైన సంఘటనలు జరగకుండా తగు భద్రత చర్యలు చేపట్టారు.

అంగన్వాడి హెల్పర్స్ ఇంటర్వ్యూలు నిర్వహించిన పీఒ

పార్వతీపురం, మార్చి 18, మేజర్ న్యూస్ :

పీఎం జన్ మన్ అంగన్వాడి హెల్పర్స్ ఇంటర్వ్యూ లను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మరియు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మంగళ వారం తన ఛాంబరులో నిర్వహించారు. మొత్తం ఎనిమిది పోస్టులకు గాను 13 మంది అభ్యర్థులు హాజరుకాగా, ఒక్కొక్కరిని పిలిచి ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూ ప్యానల్ లో ప్రాజెక్ట్ అధికారితో పాటు ఐసీడీఎస్ పథక సంచాలకులు డా. టి.కనకదుర్గ, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి,సీడిపీఒ తదితరులు ఉన్నారు.

ఎఫ్ ఎ సి తాసిల్దారుగా శేఖరం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 18 (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండల తాసిల్దార్ గా నిమ్మల శేఖరం మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఉన్న తాసిల్దార్ శివన్నారాయణ కు భామిని తాసిల్దార్ గా ఉన్నతాధికారులు బదిలీపై పంపించారు. అయితే అక్కడ ఉన్న తాసిల్దార్ ఎన్.అప్పారావుని సోమవారం గుమ్మలక్ష్మీపురం మండల తాసిల్దార్ గా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ మేరకు అప్పారావు మండల తాసిల్దారుగా సోమవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం గుమ్మలక్ష్మీపురంలో ఉన్న డిప్యూటీ తాసిల్దార్ నిమ్మల శేఖరం కు ఇన్చార్జి తాసిల్దారుగా బాధ్యతలు అందించారు. మరలా అప్పారావు పాలకొండ కె ఆర్ సి సి తాసిల్దార్ గా అధికారులు బదిలీ చేశారు. అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ శేఖరం మాట్లాడుతూ, తనకు ఉన్నతాధికారులు అప్పచెప్పిన బాధ్యతలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మండల ప్రజలు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది తనకు సహకారం అందించాలని కోరారు.

గిరిజనుల సమస్యలపై గళమెత్తిన కాంగ్రెస్ నాయకులు

-ఐటీడీఏను నిర్వీర్యం చేస్తున్నారు...-గిరిజనుల నిధులు గిరిజనేతరులకు వినియోగిస్తున్నారు -ఐ టి డి ఏ నిధులన్నీ పక్కదారి పడుతున్నాయి -గిరిజనుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి -గిరిజనుల్లో రక్తహీనత లేకుండా చూడాలి -విద్యా, వైద్యం, వ్యవసాయ సమస్యలను పరిష్కరించాలి- తాగునీటి సదుపాయం కల్పించాలి -డోలీలు మోతలు లేకుండా చూడాలి -గిరిజనేతరులకు ఇచ్చిన ఉద్యోగాలు గిరిజనులకు అప్పగించారు -ఆదివాసి గిరిజన, రైతు సంఘాల 48 గంటల ధర్నాకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పార్వతీపురం, మార్చి 18, మేజర్ న్యూస్ :

గిరిజనుల సమస్యలపై భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు గళమెత్తారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం నియోజకవర్గం ఓబీసీ చైర్మన్ శిరసుపల్లి సాయి శ్రీనివాస్, పార్టీ నాయకులు కోలా కిరణ్, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివాసి గిరిజన రైతు సంఘాలు చేపడుతున్న 48 గంటల ధర్నాకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు గిరిజనుల ఓట్లతో పబ్బం గడుపుకుంటున్నాయన్నారు. అంతేగాని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నించటం లేదని ఆరోపించారు. గిరిజనుల కోసం అవతరించిన ఐటీడీఏ ను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. సకాలంలో గవర్నర్ బాడీ సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. గిరిజనుల కోసం ఉపయోగించాల్సిన ఐ టి డి ఏ నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. కొన్ని సందర్భాలలో గిరిజనేతరులకు కూడా వినియోగించటం బాధాకరమన్నారు. గిరిజనులకు చెందాల్సిన ఉద్యోగాలు గిరిజనేతరులు అనుభవిస్తున్నారన్నారు. తక్షణమే గిరిజన యాత్రలను ఉద్యోగాల నుండి తొలగించి, అర్హులైన గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఐటీడీఏ నిధులన్నీ డ్రా చేయడం జరుగుతుందన్నారు. ఒకప్పటి ఐటిడిఏ ప్రాబల్యం తగ్గి వెలవెలబోతుందన్నారు. పోషకాహారం లోపంతో అధికంగా గిరిజన ప్రజలు రక్తహీనతకు లోనవుతున్నారన్నారు. గిరిజనులు పండించే పంటలు సేకరించిన అటవీ ఫలసాయానికి గిట్టుబాటు ధరల పెంచక ఆది నుండి దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. ప్రభుత్వమే గిరిజనుల నుండి పంటలను, అటవీశాఖ ఫల సాయాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలన్నారు. జీడి పంటను ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి, జీడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. గిరిజన ప్రాంతాలను వేధిస్తున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అవసరమైన ఇంజనీరింగ్, బిఈడి, డైట్, మెడికల్, పీజీ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. గిరిశిఖర, గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ రహదారులు నిర్మించి డోలీల మోతలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన వ్యవసాయానికి విత్తనాలు, ఎరువులు, పెట్టుబడి ఉచితంగా అందజేయాలన్నారు. పండిన పంటను గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. జిసిసి లకు ప్రాణం పోయాలన్నారు. గిరిజనులను వేధిస్తున్న విద్య, వైద్యం, వ్యవసాయ సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కారానికి గిరిజనులు చేపట్టిన ధర్నాకు తమ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు.

పెద్దూరులో బోరు బావులు మరమ్మతులకు చర్యలు

-క్రాష్ ప్రోగ్రాం కార్యక్రమంలో బోరు బావులు మరమ్మత్తులు -సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు -మంచినీటి సమస్య లేకుండా చర్యలు... ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు

గరుగుబిల్లి,మార్చి18,మేజర్ న్యూస్:

మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో ప్రస్తుత వేసవి కాలం లో ప్రజలు తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా గ్రామ పంచా యతీ సర్పంచ్ మచ్చ నారాయ ణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడులు తగు చర్యలు చేపట్టా రు. ఈమేరకు మండల ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న క్రాస్ ప్రోగ్రాంలో భాగంగా మంచినీటి బోరుబావులు మరమ్మత్తులు చేపట్టడం జరుగు తుందని ఉపసర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు తెలిపారు. గ్రామ పంచా యతీ పరిధిలోని ఆయా వీధులలోని మంచినీటి బోరుబావులను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామంలో ప్రజలు మంచినీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా బోరు బావులను మర మ్మతులు చేయించడం జరిగిందని చెప్పారు

50% రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ.

-వ్యవసాయ శాఖ కురుపాం ఏ డి ఏ నిర్మల జ్యోతి.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 18, (మేజర్ న్యూస్).

50 శాతం రాయితీపై రైతులకు ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తుందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఎడిఎ నిర్మల జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని జెకె పాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, రోటో వాటర్స్, పవర్ వీడర్, స్ప్రేయర్స్ పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ఘనజీవామృతం తయారీ చేసి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఒ సిహెచ్.ప్రసాదరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కిమిడి భూషణ్, గణేష్, చామంతి ఉన్నారు.

అమ్మా దేవి కొండ వద్ద ఏనుగులు జోన్ పెట్టొద్దు

-ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారుల పనులను అడ్డుకున్న వైనం -సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పనులను అడ్డుకున్న గ్రామస్తులు. .

సీతానగరం, మార్చ్ 18 మేజర్ న్యూస్...

మండల కేంద్రంలో జోగంపేట కొండ వద్ద ఏనుగులు జోన్ ఏర్పాటు కొరకు అమ్మాదేవి కొండ చుట్టూ అటవీ శాఖ అధికారులు చేపడుతున్న ట్రెంచ్ కటింగ్ (కందకాలు త్రవ్వకం)పనుల్లో ఆపాలని ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో అప్పయ్యపేట, జోగంపేట గుచ్చిమి, తాన సీతారాంపురం, పులుగుమ్మీ, గదబ వలస,రేపటి వలస, తామర ఖండి గ్రామ ప్రజలు సహకారంతో పనులు అడ్డుకుని, జెసిబి,ప్రోక్లైనర్ తో కందకాలు తవ్వడం పనులు చేస్తున్న యంత్రాలను అడ్డుకొని బయటకు పంపించడం జరిగింది, ఈనెల 13వ తేదీన ఇలాగే అప్పయ్యపేట వద్ద పనులు చేస్తున్న యంత్రాన్ని అడ్డుకోవడం జరిగింది. ఈ మేరకు రైతు సంఘం నాయకులు ఎం , కృష్ణమూర్తి మాట్లాడుతూ,ఈ కొండ పరిసర ప్రాంతాల్లో గత 50 ఏళ్లుగా పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు కూడా మంజూరు చేసిందని, రైతు భరోసా కూడా వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ముందస్తు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రజలను ఇబ్బందులు గురి చేయడం తగదని, మరియు కొండ దిగువ ఆయకట్టు భూములకు అంధకాలు తవ్వడం ద్వారా సాగు నీరు ఆటంకం కలుగుతుందని, వర్షాకాలంలో ఈ కొండగడ్డల ద్వారా సీతానగరం లో 100 ఎకరాల విస్తీర్ణం గల వెంకటరాయుడి ,గుచ్చిమి గ్రామంలో తాన్నచెరువు, అప్పయ్య పేట గ్రామంలో గొట్టాపు చెరువు, అప్పయ్య బంద, బుడ్డి పేట లో గల రామ సాగరం చెరువు,,కొమటి చెరువు, కారివాని బంధ,లక్ష్మీపురం గ్రామంలో గల మావుళ్ళ చెరువులు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందనితెలిపారు, ఏనుగులు ఎక్కడి నుంచి వచ్చాయో అక్కడికే తరలించాలని, లేదా జంతు సంరక్షణ కేంద్రానికి తరలించాలి, అంతేకానీ జిల్లా నడిబొడ్డున జనావాసాల మధ్య ఏనుగు జోన్ పెట్టడం ప్రభుత్వానికి క్షంతవ్యం కాదు, ఇప్పటికే జిల్లాలో 38 మంది ఏనుగుల దాడిలో మరణించారని, రైతుల పంటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయని, అటువంటిది ఏనుగులను జనాల మధ్య వదలడం పాలకులకు మంచి పద్ధతి కాదని కావున ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలని లేదంటే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ఏనుగుల జోన్ రద్దు చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, సీతానగరం మండల నాయకులు రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ,రెడ్డి రమణమూర్తి, ర్యాప్టవలస గుచ్చిమి తామరకండీ మొదలగు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైరల్ హెపటైటిస్ తో అప్రమత్తంగా ఉండాలి: డి ఎం హెచ్ ఓ

పార్వతీపురం రూరల్ మార్చి 18 (మేజర్ న్యూస్) :

అవగాహన,అప్రమత్తంతో వైరల్ హెపటైటిస్(వైరల్ సంబంధిత కాలేయ వ్యాధి) సోకకుండా జాగ్రత్త పడవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. కాలేయ వ్యాధి నియంత్రణ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. వైరస్ ద్వారా సోకే కాలేయ వ్యాధికి కారణం ఐదు రకాల వైరస్ లని అవి హెపటైటిస్ ఎ,బి,సి,డి,ఇ అని ఇందులో హెపటైటిస్ బి ముఖ్యమని అన్నారు.రోగ లక్షణాలు,నిర్ధారణ పరీక్షలు ద్వారా వ్యాధిని గుర్తించవచ్చని తెలిపారు. వైరల్ హెపటైటిస్ సోకిన వారిలో శరీరం త్వరగా అలసిపోవడం,కడుపు నొప్పిగా ఉండటం,ఆకలి లేకపోవడం,వికారం మరియు వాంతులు,చర్మం రంగు మారడం,కళ్ళు పసుపు రంగులోకి మారడం(కామెర్లు),యూరిన్ రంగు మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.అవగాహన, జాగ్రత్తలతో వ్యాధిని శులభంగా నివారించవచ్చని తెలిపారు.శుభ్రమైన నీరు,ఆహారం తీసుకోవడం,వ్యాధి గ్రస్తులు వాడిన బ్లేడ్లు,సూదులు,టూత్ బ్రష్ లు వాడకూడదన్నారు.అసురక్షితమైన సూదుల ద్వారా పచ్చ బొట్లు వేసుకోరాదన్నారు.వ్యాధిగ్రస్తుల రక్తం,విచ్చలవిడి శృంగారం ద్వారా వ్యాధి సోకుతుందన్నారు. ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలాన్నారు.నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని గుర్తించవచ్చని తద్వారా తగిన చికిత్స,నివారణ చర్యలు చేపట్టడం ద్వారా అరికట్టవచ్చని అన్నారు.గర్భవతులు అందరికీ హెపటైటిస్-బి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెపటైటిస్-బి వ్యాధి సోకిన వారికి పుట్టిన పిల్లలకు ఆసుపత్రుల్లో వెంటనే ఇమ్యునో గ్లోబ్యులిన్ వేయించాలన్నారు.అలాగే పుట్టిన వెంటనే పిల్లలందరికీ హెపటైటిస్-బి టీకా తప్పనిసరిగా వేయించాలన్నారు.వైరస్ సంబంధిత కాలేయవ్యాధి పై క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిపిఓ లీలా,డెమో సన్యాసిరావు,డిఎస్ఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవం

పాలకొండ, మేజర్ న్యూస్

ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఉద్దానం %టజూశీ% పనిచేస్తున్న మందస మండలం లోని చిన్న బహడ పల్లి గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆర్ట్స్ సంస్థ నాబార్డ్ సహకారము తో ఎర్పాడిన ఉద్దానం రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వార మందస మండలం ప్రాంతాల్లో ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకం, విలువ ఆధార శిక్షణ ఇచ్చి ఉత్పత్తులకు ఎక్కువ దార వచ్చే లాగ చేసి రైతులను అర్థికం గా మరింత బలోపేతం చేసేలాగా క్రుషి చేస్తున్నారు.మహిళలు అందరు అన్ని రంగాలలో రాణించాలని అలాగే లింగ బేధం లేకుండా పిల్లల్ని పెంచాలి మహిళా రైతులుగా మండలంలో ఎక్కువగా ఉండాలని అలాగే మహిళలు ఎక్కువ ఓర్పు గలవాలని ఈ తలుచుకుంటే ఏదైనా చేయగలరని తహసీల్దార్ ఎస్ హైమావతి గారు తెలియచేశారు, వెలుగు %జజ% మీనాక్షిగారు మాట్లాడుతున్నారు మహిళా మిత్రులందరికీ రైతుగా ఎదగాలని అలాగే సేంద్రియ పద్ధతిలో పెరట కూరగాయలు పండించాలని అని తెలియజేశారు %×జణూ% సూపర్వైజర్ రాజేశ్వర్ గారు మహిళా దినోత్సవం ప్రాముఖ్యత గురించి మహిళలుఅన్నీ రంగాలలో ముందర ఉండండి సమాజానికి ఒక ఉదాహరణ గా నిలవాలి అని తెలియజేసారు కృష్ణ ప్రసాద్ ఎస్సై మహిళా అత్యాచారాల గురించి ఆడపిల్లల యొక్క ఎదుగుదల గురించి అరాచకాలు గురించి ఈ సమస్య వచ్చినా ఈ మండలంలో ఒక అన్నగా మీకు సాయం చేస్తానని తెలియజేశారు. సర్పంచ్ వెంకటరావు గారు మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్నటువంటి మహిళలు మహిళా రైతులుగా ఉద్దానం %టజూశీ% మహిళా రైతులుగా ఉంటూ ఎన్నో శిక్షణా కార్యక్రమాలు పొందుతూ ఇంకా ఈ గ్రామ మహిళల అభివృద్ధి చెందాలని కొన్ని ఉదాహరణలతో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో %ణజజదీ% బ్యాంక్ మేనేజర్ గారు, %ఎఉ స్ఫుతీబ, జఖీ%, అంగన్వాడి కార్యకర్తలు ఉద్దానం %దీఉణం% జానకి రామారావు, వెంకట్రావు గ్రామ పెద్దలు , %ూ=ూ% సిబ్బంది, మారాలపోలమ్మ సీఈఓ, ప్రయాంక, స్వేచవతి %టజూశీ జజూశీ దీఉణ% ,మహిళా రైతులు, గ్రామ పెద్దలు పాల్గోనటం జరిగింది. ఆదర్శం గా నిలిచిన మహిళల్ను నారీ శక్తి పురస్కారం తో సన్మానించి, కార్యక్రమానికి వచ్చిన మహిళకు ఆటలు ఆడించి బహుమతులు అందజేయటం జరిగింది.

ఈనెల 25 నుంచి పంచమ రాత్రి జాతర మహోత్సవాలు.

-శ్రీశ్రీశ్రీ ఉమా సహిత కైలాసనాధుని 42వ వార్షికోత్సవం సందర్భంగా. -ప్రజలు జయప్రదం చేయాలని సర్పంచ్, కమిటీ పిలుపు.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 18, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ఉమా సహిత కైలాసనాధ స్వామి 42వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులు యాత్ర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచి బొత్తాడ గౌరీ శంకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కైలాసనాధ స్వామి కమిటీ ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురంలో మంగళవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. యాత్ర సందర్భంగా పలు సంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు సాయి గణేష్ బుర్రకథ దళం చే బుర్రకథను ప్రదర్శిస్తారని, రెండవ రోజు గుమ్మలక్ష్మీపురం వాస్తవ్యులు రాయల్ ఆర్కెస్ట్రా మరియు ఎస్ఎస్డి డాన్స్ నిర్వహిస్తారని అన్నారు. మూడవరోజు శ్రీ శ్రీనివాస బుర్రకథ దళం వారిచే బుర్రకథను ప్రదర్శిస్తారని అన్నారు. నాలుగవ రోజు గజపతినగరం వారిచే రేలా రేలా ప్రోగ్రామును ప్రదర్శిస్తారని అన్నారు. అలాగే 5వ రోజు రాక్ రేంజర్స్ మెగా ఈవెంట్స్ విజయనగరం వారిచే ప్రోగ్రాములు ప్రదర్శిస్తారని అన్నారు. ఈ మేరకు ఈ ఐదు రోజులపాటు జరిగే జాతర మహోత్సవాలను ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పాలక ప్రేమనంద్, ఆలయ,యాత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కమిషనర్ చర్యలు... వసూళ్ల వరదలు

-లక్ష్యసాధనకు మున్సిపల్ యంత్రాంగం పాట్లు

పార్వతిపురం రూరల్ మార్చి 18 (మేజర్ న్యూస్):

మున్సిపాలిటీకి రావాల్సిన బకాయి పనులు ,ఇంటి పనులు, ఆస్తి పనులు, కొళాయి పనులు వసూలు చేసేందుకు కమిషనర్ తీసుకున్న చర్యలు తో వసూళ్ల పర్వం కొనసాగుతుంది. కార్యాలయ అధికార యంత్రాంగం తో పాటు వార్డులో గల సచివాలయ సిబ్బంది నుంచి అన్ని శాఖల ఉద్యోగుల అందరూ బృందాలుగా ఏర్పడి పన్నుల వసూలుకు రాత్రి పగలు శ్రమిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తుంది పనులు వసూలు చేస్తే ప్రభుత్వానికి నిధులు వరద కురిపిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగిస్తుండడంతో మున్సిపాలిటీకి రావాల్సిన బకాయిల వసూలుకు కమిషనర్ తనదైన శైలిలో సిబ్బందిను సిద్ధం చేశారు. ఇప్పటికే రావలసిన బకాయిలకు సంబంధించి ఆయా బకాయిదాలకు నోటీసులు జారీ చేశారు. ఈ జాబితా ఆధారంగా బకాయి పడ్డ గృహ యజమానులు వ్యాపార సముదాయాలు వారిని వ్యక్తిగతంగా కలుస్తూ సకాలంలో పనులు చెల్లించే ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నారు ఇప్పటికే మున్సిపల్ రెవిన్యూ అధికారితో కలిసి సచివాలయం ఉద్యోగులు బకాయి పడ్డ వారిని కలుస్తూ వారి నుంచి పనులను వసూలు చేస్తున్నారు ఇదే స్ఫూర్తిగా మార్చి నెల ఆఖరి వరకు విధిని నిర్వహిస్తే సులువుగా లక్ష్యసాధనను సాధించగలమని ఆశాభావం అందరిలో వ్యక్తం అవుతుంది ఏదేమైనా ఇటీవల నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అప్పట్నుంచి తనదైన శైలిలో మున్సిపల్ అభివృద్ధి కోసం కమిషనర్ అడుగులు వేస్తున్నారు పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎక్కడికక్కడ పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు ఉదయం నుంచి పారిశుధ్య కార్మికులను సిద్ధం చేసి పరిస్థితులను నేరుగా రంగంలోకి దిగి తెలుసుకుంటారు అంతే కాకుండా విధుల్లో చేరినప్పటి నుంచి మూడుసార్లు అన్న క్యాంటీన్లో సందర్శించి అక్కడి పరిస్థితులను చుట్టుపక్కల పరిశుభ్రతను పరిశీలించారు ఈ పరిశీలన భాగంగా మంగళవారం ఉదయాన్నే అన్న క్యాంటీన్ సందర్శించి అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఏదేమైనా కమిషనర్ చర్యలతో ఒక విధంగా క్రింది స్థాయి సిబ్బంది ఆందోళనకు గురైన లక్షసాధనలో సతశాతం విజయం సాధిస్తే ప్రభుత్వం నుంచి మంచి గుర్తింపు వస్తుందని సహ ఉద్యోగులే ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయ సిబ్బందికి డివైస్ పంపిణీ చేసిన ఎంపీడీవో పైడితల్లి

-సర్వేలు చేసేందుకు డివైస్ లు ఎంతగానో ఉపయోగపడతాయి -సచివాలయం సిబ్బంది సర్వేలు వేగవంతం చేయాలి -మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడి

గరుగుబిల్లి,మార్చి18,మేజర్ న్యూస్:

గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రస్తుతం అందజేస్తున్న డివైస్ లుతో సర్వేలు చేపట్టేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధి లోని ఉద్దవోలు గ్రామ సచివాలయం లో మంగళవారం సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం మంజూరు చేసిన డివైస్ లను ఎంపీడీవో పైడి తల్లి పంపిణీ చేశారు. ఈసందర్భం గా ఎంపిడిఓ పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో పి4 సర్వేతో పాటు, వర్క్ ఫర్ హోమ్ సర్వేలను చేపట్టడం జరుగుతుంద న్నారు. ఈమేరకు ఈసర్వేలను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా గ్రామ సచివాలయ సిబ్బంది పూర్తి చేయాల్సి ఉందని ఎంపీడీవో పైడి తల్లి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

విశాఖ డాబా, సలోని స్పేర్ పార్ట్స్ షాపులపై చర్యలు తీసుకోవాలి.

-ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 18, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట పంచాయతీ, గుణుపూర్ జంక్షన్ లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న విశాఖ డాబా, సలోని స్పేర్ పార్ట్స్ షాపుల పై తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులకు ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు ఆరిక చంద్రశేఖర్, ఇంటికొప్పల రామకృష్ణారావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీ పురంలో వీరు విలేకరులతో మాట్లాడుతూ, ఏజెన్సీలో భూ బదలాయింపు చట్టం 1/70 కి వ్యతిరేకంగా ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న గిరిజ నేతరులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వాస్తవానికి వారు నిర్మాణాలు చేపడుతున్న స్థలం గ్రామ కంఠంలో ఉన్నప్పటికీ సర్పంచ్, పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. సంబంధిత అక్రమ నిర్మాణదారులు పూర్తిగా ఆ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సబబని అన్నారు. అలాగే కురుపాం మండలం, పి.లేవిడి గ్రామ సమీపంలో ఉన్న సబ్ స్టేషన్ ఎదురుగా నిర్మాణం చేపట్టిన కాజా డాబా కూడా ప్రభుత్వ స్థలం అని, దానికి కూడా ప్రభుత్వం నుంచి గాని, రెవెన్యూ అధికారుల నుంచి గాని ఎట్టి అనుమతులు లేవని అన్నారు. ఈ మేరకు సంబంధిత అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

50% రాయితీపై రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు మంజూరు

-మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి వెల్లడి -

ఆధునిక వ్యవసాయ పరికరాలకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

గరుగుబిల్లి,మార్చి18,మేజర్ న్యూస్:

ప్రభుత్వం రైతులకు యాబై శాతం రాయితీపై ఆధునిక వ్యవసాయ పరికరాలు మంజూరు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి అన్నారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం స్థాని క విలేకరులతో మాట్లాడారు. ప్రస్తు తం ఆధునిక వ్యవసాయ పరికరాలు మంజూరు చేయడం జరుగుతుంద ని, ఈమేరకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం రైతులు దరఖాస్తు లు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి విజయభారతి వెల్లడిం చారు. రైతులకు ఆధునిక వ్యవ సాయ పరికరాలు ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, రోటా వీటర్స్, పవర్ వీడర్, స్ప్రేయర్స్, తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలు అందు బాటులో ఉన్నాయన్నారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయ పంట లపై రైతులకు అవగాహన కల్పించ డం జరుగుతుందని ఏవో విజయ భారతి తెలిపారు.

నదికి రహదారి సౌకర్యం కల్పించిన వైసిపి నాయకులు రంగునాయుడు

-హర్షం వ్యక్తం చేస్తున్న మక్కువ గ్రామస్తులు

మక్కువ, మార్చి 18, మేజర్ న్యూస్:-

మండల కేంద్రమైన మక్కువ ను ఆనుకుని ఉన్న సువర్ణముఖి నదికి మండల వైసీపీ నాయకులు మావుడి రంగు నాయుడు రహదారి సౌకర్యం కల్పించారు. ఇంతవరకు నదికి రహదారి సౌకర్యం లేక పుర ప్రజలు రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. గమనించిన వైసీపీ నాయకులు మావుడి రంగు నాయుడు తమ స్వంత డబ్బులు వెచ్చించి జెసిబి సహాయంతో రాకపోకలకు అనువుగా ఉండే విధంగా నీలాటి రేవు రహదారి పనులు చేపట్టారు. ఎవరికీ పట్టని విధంగా ఉన్న నీలాట రేవుకు రహదారి సౌకర్యం కల్పించిన మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు మండల ప్రజలు అభినందిస్తున్నారు.

స్టాఫ్ నర్సులకు లిశిక్షణ పత్రాలు పంపిణీ:

పార్వతీపురం రూరల్ మార్చి 18 (మేజర్ న్యూస్):

పిహెచ్సీ ల్లో సాధారణ ప్రసవాలు మెరుగు పడేందుకు ప్రభుత్వం ఇచ్చిన శిక్షణ సద్వినియోగం చేసుకొని పిహెచ్సి స్థాయిలోనే అన్ని ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్టాఫ్ నర్సులకు సూచించారు. సాధారణ ప్రసవాలపై రీ ఓరియంటేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న స్టాఫ్ నర్సులకు ఆరోగ్య కార్యాలయంలో మంగళవారం డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ధృవ పత్రాలను అందజేశారు. బృందాల వారీగా పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు నిర్దేశించిన ఎఎన్బిఏ (స్కిల్డ్ బర్త్ అటెండెంట్) శిక్షణా కార్యక్రమం లో మొదటి బ్యాచ్ కి గత నెల 24 న ప్రారంభించి ఈ నెల18 వరకు 21రోజులు జిల్లా ఆసుపత్రిలో,ఆరోగ్య కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో గైనకాలజిస్ట్ లు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. గర్భదారణ ,ప్రసవం,ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలను నివారించడంలో నైపుణ్యతను పెంపొందించడం,ప్రసవానంతరం కాలంలో గర్భిణీ,బాలింత,శిశువులకు ప్రాథమిక మరియు అత్యవసర సంరక్షణ అందించడం,హైరిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించి ప్రమాదకర పరిస్థితులకు దారి తీయకుండా సురక్షిత సాధారణ ప్రసవం మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మాతా,శిశు మరణాలు నివారించడం, పిహెచ్సీ ప్రసవాలు మెరుగు పర్చడం శిక్షణ ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా ఎం. వినోద్ కుమార్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన నీలవడి

-అగ్గి మల్లెల్లో అమ్మవారు మొక్కలు తీర్చుకున్న భక్తులు

పార్వతిపురం రూరల్ మార్చి 18 (మేజర్ న్యూస్):

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులోని నీలావడి గ్రామం భక్తులతో జనసంద్రంగా మారింది. సమీప గ్రామాలతో పాటు పక్క రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో అగ్నిగంగమ్మ భక్తులు తరలిరావడంతో అన్ని వీధులు కూడా జనసంద్రంగా దర్శనమిచ్చింది ఎక్కడికక్కడ అమ్మవారిని కొలుస్తూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన మండపంలో అమ్మవారు అగ్గి మల్లెలు త్రొక్కుతూ నిప్పులో కాల్చిన గుణపాళ్లను చేత పట్టుకొని ఆమె నిదర్శనని చూపారు. ప్రతి ఏడాది అగ్నిగంగమ్మ జాతర అత్యంత భక్తిశ్రద్ధల మధ్య కన్నులు పండుగగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఏడాది కూడా అమ్మవారి జాతర ఎంతో వైభవంగా నిర్వహించారు. ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ, బందుగాం పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రం నుంచి మంగళవారం ఉదయం నుంచి అమ్మవారి దర్శనం కోసం వేలాదిగా భక్తులు తరలి రావడంతో క్యూ లైన్ లో వేచి ఉండి దర్శనాలు చేసుకున్నారు ఉత్సవ మండపం వద్ద ఏర్పాటు చేసినా అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడది అమ్మవారి జాతర ప్రశాంతంగా ముగియడంతో ఆలయ కమిటీ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం ఉదయం గ్రామపుర వీధిలో ఘటాలను ఊరేగించి ప్రధానాలియానికి అమ్మవారిని సాగనంపే కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగుతుంది.

భవన నిర్మాణాలు చేపట్టేవారు తప్పనిసరిగా పంచాయతీ అనుమతి తీసుకోవాలి.

-జిల్లా టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి నాగ లత.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 18 (మేజర్ న్యూస్):

గ్రామాల్లో భవన నిర్మాణాలు చేపట్టేవారు తప్పనిసరిగా గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవాలని జిల్లా టౌన్, కంట్రీ ప్లానింగ్ అధికారి జి. నాగ లత అన్నారు. ఎంపిడిఒ కార్యాలయం లో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు.అనుమతి తీసుకున్న తర్వాతే లబ్ధిదారుడు భవన నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.సాల్మన్ రాజ్, ఈవోపీఆర్డి ఎన్.ధర్మారావు ఉన్నారు.

మండలంలో పలువురు బీజేపీ లో చేరిక.

కొత్తూరు మార్చి 18 (మేజర్ న్యూస్)

పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం మహర్తా పురం, ఉప్పరపేట, గూనభద్ర గ్రామాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు సమక్షంలో సుమారు ఇరవై కుటుంబాల వారు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా వేసి సాదరం గా పార్టీలోనికి ఆయన ఆహ్వానించారు. వారి రాక ను సిరిపురం స్వాగతించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జంక వెంకటరావు, జాన్ కటారీ ఉపేంద్ర,పొగిరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

బాడంగి, మార్చి 18, మేజర్ న్యూస్:

మండలంలోని బొత్సవాని వలస గ్రామంలో చెరుకు క్రషర్ లో సోమవారం విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి వేపాడ మండలం డబ్బా రాజుపేట గ్రామానికి చెందిన రామ్ కుమార్(25) వ్యాను పై పెట్టిన సామాన్లు లో బట్టలు తీస్తుండగా మీదన ఉన్న హై టెన్షన్ విద్యుత్తు వైరు తగిలి కరెంట్ షాక్ తగిలిందని వెంటనే బాడంగి సిహెచ్సి కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు ఈ విషయాన్ని ఎస్ ఐ జె తారకేశ్వరరావు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపినట్లు విలేకరులకు తెలిపారు

ఘనంగా బాడంగి పోలమ్మ గ్రామ దేవత పండుగ

బాడంగి, మార్చి 18, మేజర్ న్యూస్:

మండల కేంద్రంలో ప్రతి ఏడాది మార్చి నెలలో శివరాత్రి వెళ్ళాకా నిర్వహించే కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బాడంగి పోలమ్మ గ్రామ దేవత పండగ గత ఆదివారం, సోమవారం, మరియు మంగళవారం, ఘనంగా నిర్వహించారు ఆదివారం ఉయ్యాలకంబాలు సోమవారం తోలేల్లు, మంగళవారం ఉయ్యాల కంబాలు బాడంగి పోలమ్మ, పరదేశమ్మ అమ్మవారి ఘటాలు ఊరేగింపు గ్రామ సాంప్రదాయం ప్రకారం ఉజ్జీలు రథం బండ్లు గ్రామంలో తిరగడం కోలాటం సన్నాయి మేళాలు తదితర పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు భక్తులు అమ్మవారికి మొక్కలను చెల్లించుకున్నారు బుధవారం ఉదయం అమ్మవారిని నూతనంగా నిర్మించిన బాడంగి పోలమాంబ గుడి వద్దకు గ్రామ ప్రజలంతా తోడు వెళుతూ సాగనంపుతారు కోళు ్ల ను, మేకలను, గొర్రెలను, అమ్మవారికి బలిచ్చి మొక్కులు ను భక్తులు చెల్లించుకోవడం సాంప్రదాయ బద్ధంగా వస్తున్న ఆచారం

ఫారం పాండ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి, మార్చ్ 18, మేజర్ న్యూస్:

బాడంగి మండలం కు 2024 – 25వ ఆర్థిక సంవత్సరములో 259 ఫారం పాండ్స్ మంజూరు అయ్యాయని వీటిని అర్హులై మంజూరైన లబ్ధిదారులందరూ త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన మండలంలోని పిన్నవలస గ్రామంలోఉపాధి హామీ పనులు లో భాగంగా ఫారం పాండ్స్ పనులు ను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు ఈ ఫారం పాండ్స్ 9ఐ9 కొలతలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు ఫారం పాండ్స్ వలన రైతులకి గొప్ప మేలుజరుగుతుందని నీటి నిల్వతో పాటు భూగర్భ జలాలు స్థాయి నీ పెంచవచ్చు అని.కావునా రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా సాంకేతిక సహాయకులు ఉపాధి వేతనదారులుపాల్గొన్నారు

శివాలయ పునర్ అభివృద్ధి పనులకు కోట్ల భారీ ఆర్థిక సాయం

పూసపాటిరేగ మార్చి 18, మేజర్ న్యూస్ :

చారిత్రక ప్రసిద్ధి చెందిన స్వయంభు వెలసిన శివలింగాలు ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతూనే ఉండేవి. అటువంటి చారిత్రక శివలింగాల ప్రదేశాన్ని అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక తీర్థప్రదేశంగా తీర్చిదిద్దాలన్నదే ఆ సర్పంచ్ సంకల్పం. అటువంటి పుణ్యభూమిలో వెలసిన శివలింగాలతో పాటు నందీశ్వరుని వెలసిన ప్రదేశాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ఆ సర్పంచ్ శివాలయ అభివృద్ధికి భారీ విరాళాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఆయనే పూసపాటిరేగ మండలంలోని కొవ్వాడ పంచాయతీకి చెందిన సర్పంచ్ కోట్ల రఘు. గజిని మహమ్మద్ కాలంలో స్వయంభు వెలసిన శివలింగాలతో పాటు నందీశ్వరుడు కొవ్వాడ స్మశానం పక్కన వెలిసిందని చరిత్ర చెబుతోంది. కొన్ని వందల సంవత్సరాల కిందట వెలసిన శివలింగాల ప్రదేశంలో రుద్రునికే ఆలనా పాలనా ఉండేది కాదు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉన్నప్పటికీ శివలింగాలు చెక్కుచెదరకుండా ఉండడం విశేషం. వీటిని కొందరు తరలించకపోయేందుకు అర్ధరాత్రి సమయంలో తవ్వకాలు చేపట్టినప్పటికీ విఫలమయ్యారన్న చారిత్రక ఆనవాళ్లు చెబుతోంది. కొన్నేళ్ల కిందట శివాలయ అభివృద్ధికి చర్యలు చేపడితే అనర్థాలు సంభవించేవని కొంతమంది భయపెట్టేవారు. ఇంత చారిత్రిక స్వయంభు వెలసిన శివలింగాలతోపాటు నందీశ్వర విగ్రహ అభివృద్ధి చేయాలన్న సంకల్పం సర్పంచ్ కోట్ల రఘు మదిలో మెదలడంతో శివాలయ అభివృద్ధికి కమిటీ వేయడంతో పాటు ఆ కమిటీ ద్వారా అభివృద్ధి పనులకు సర్పంచ్ కోట్ల రఘు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ వస్తున్నారు. ఇటీవల కాలంలో శివరాత్రి పర్వదినాన్ని పరమేశ్వరునికి భారీ ఎత్తున హోమాలు రుద్రాభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలకు గాను రూ. 2.50 లక్షల ఆర్థిక సహకారాన్ని అందించి శివరాత్రి పర్వదినోత్సవాలను ఘనంగా జరిపించగా,తాజాగా శివాలయ పునర అభివృద్ధి నిర్మాణ పనులకు గాను రూ. లక్ష భారీ ఆర్థిక సహాయాన్ని కమిటీ సభ్యులకు సర్పంచ్ కోట్ల రఘు మంగళవారం అందించి తన దార్సనికిత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోట్ల సత్యం నాయుడు, అప్పలనాయుడు,సురేష్, సోంబాబు తదితరులు పాల్గొన్నారు

జూడో విజేతలను అభినందించిన జెసి సేతు మాధవన్

విజయనగరం బ్యూరో , మార్చి 18, మేజర్ న్యూస్ :

జూడో పోటీల్లో విజేతలుగా నిలిచిన నెల్లిమర్ల కెజిబివి కి చెందిన విద్యార్థినులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ తన ఛాంబర్లో మంగళవారం అభినందించారు. ఈ నెల 9న స్థానిక విజ్జీ స్టేడియంలో జూడో ఎంపికలు జరిగాయి. ఈ పోటీల్లో నెల్లిమర్ల కెజిబివి కి చెందిన 8 మంది విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు 15,16 తేదీల్లో విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. వీరిలో జిల్లాకు చెందిన వై.అనూష 52 కిలోల విభాగంలో రెండో స్థానంలో, పి.జ్యోత్సారాణి తృతీయ స్థానంలో నిలిచారు. బి.భార్గవి 63 కిలోల విభాగంలో రెండో స్థానంలో నిలిచారు. అలాగే 70 కిలోల విభాగంలో పి.సత్య కూడా ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వై.అనూష జాతీయ పోటీలకు సైతం ఎంపికయ్యింది. వీరిని జెసి సేతుమాధవన్ అభినందించి, మరిన్న విజయాలను సాధించి జిల్లాకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు, ఏపిసి డాక్టర్ ఎ.రామారావు, జిసిడిఓ మాలతి, నెల్లిమర్ల కెజిబివి ప్రిన్సిపాల్ బి.ఉమ, పిడి ఎస్.రమ తదిరులు ఉన్నారు

పి4 మరియు వర్క్ ఫ్రం హోమ్ సర్వేలలో జిల్లాలో బాడంగి కు మొదటి స్థానం

బాడంగి, మార్చి 18, మేజర్ న్యూస్:

జిల్లాలో అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నటువంటి పి4 మరియు వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేలలో బాడంగి మండలం కు మొదటి స్థానము వచ్చిందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పి4 సర్వేలో మండలంలో 99.02% సర్వే పూర్తయిందని అదేవిధంగా వర్క్ ఫ్రం హోమ్ సర్వేలో 93.26% సర్వే పూర్తయిందని ఆయన అన్నారు పలు సర్వేల్లో బాడంగి మండలం జిల్లాలోనే మొదటి స్థానము రావడానికి సహకరించిన మండలంలోని అధికారులందరికీ ఎంపీడీవో కృతజ్ఞతలు తెలిపారు ఈ సర్వేలతో పాటు పలు సర్వేల్లో బాడంగి మండలం కు మొదటి స్థానం రావడం పట్ల ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పనితీరు చాలా బాగుందని ఆయన నిరంతరం పని పట్ల శ్రద్ధ చూపుతున్నారని దీనివలన బాడంగి మండలం అన్ని విధాల అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని పార్టీలు కతీతంగా ప్రజాప్రతినిధులు పలువురు విజ్ఞానవంతులు మేధావులు ఎంపీడీవో పనితీరును అభినందిస్తూ ఆయన ను ప్రశంసించారు

పది పరీక్షలకితీసుజు తీసుకు వెళ్లేందుకు ఆర్ టి సి బస్సు ఏర్పాటు పై విద్యార్థినీల హర్షం

లక్కవరపుకోట మార్చి 18: మేజర్ న్యూస్:

మండలములోని జమ్మదేవిపేట గ్రామ కేంద్రంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలను సోమవారం నుంచి జరుగుతున్నా పబ్లిక్ పరీక్షాకేంద్రాలకు తీసుకు వెళ్లి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వము ఉచిత ఆర్ టి సి స్పెషల్ బస్ ఏర్పాటు పై విద్యార్థినులు హర్షం వ్యక్తం చేయడం తో పటు సీఎం చంద్ర బాబుకి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థుల కష్టాన్ని ముందే గ్రహించి ప్రభుత్వము ఇటువంటి ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో గొప్ప విషయంగా ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో పేర్కొన్నారు

స్టోర్ రూమ్ ని తగలబెట్టింది ఆకతాయిలేనా పాఠశాలలో అగ్ని ప్రమాదంపై అనుమానాలు

చీపురుపల్లి మార్చి 18 మేజర్ న్యూస్ :

పట్టణ శివారులోని ఆర్డీవో కార్యాలయానికి దగ్గరలో రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది నిజంగా ఆకతాయిలు చేసిందా లేదా ఎవరైనా కావాలని తగులబెట్టా రా అన్న అనుమానాలపై స్థానికంగా పలు కథనాలు వినిపిస్తున్నాయి. పాఠశాల గది తలుపులు కిటికీ రెక్కలను ధ్వంసం చేసి గదిలోకి చొరబడి నిప్పు అంటించవలసిన పరిస్థితి ఎవరికి ఉంటుందని పోలీసులు, ఉపాధ్యాయులు దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. ఊరికి చివర్లో నిర్మానుష్య ప్రదేశంలో ఈ పాఠశాల ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు ఈ ప్రాంతం అడ్డాగా మారింది. ఈ నేపథ్యంలో రోజు చాలామంది ఈ ప్రాంతాన్ని వారు సరదాల కోసం వాడుకోవడం సహజమే అయినప్పటికీ తాజాగా పాఠశాల భవనంలో అగ్నిప్రమాదం జరగడంతో ఈ ప్రమాదానికి కారకులు ఎవరు అంటూ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాలలో 127 మంది విద్యార్థులు ఉండగా వారికి సుమారు ఏడుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రమాదం సంభవించిన తర్వాత విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య ఏదైనా విభేదాలు ఉన్నాయా, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మధ్య మనస్పర్ధలు ఉన్నాయా అనే అంశం పైన కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. పాఠశాల గది తలుపులు విరగగొట్టి మరి లోపలికి చొరబడ్డ దుండగులు దొంగలే అయితే లోపల గల వస్తువులను అపహరించుకుపోవాలి గాని వాటిని ఎందుకు తగలబెడతారంటూ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గడిచిన విద్యా కమిటీ ఎన్నికల్లో పాఠశాల విద్యా కమిటీ మార్పు జరగడంతో పాటు అప్పటివరకు మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్న కమిటీ లో కూడా మార్పులు జరిగినట్లు తెలుస్తుంది. మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించే పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటు చేసిన తర్వాత పాఠశాల నిర్వాహకులకు, కమిటీకి మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చీపురుపల్లి మండలం లో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా పాఠశాల భవనంలో అగ్నిప్రమాదం సంభవించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గది లోని స్కూలు రికార్డులను ధ్వంసం చేయడం, స్కూలు సామాగ్రిని అగ్నికి ఆహుతి చేయడం వంటి సంఘటన స్థానికంగా పలు అనుమానాలకు తావి స్తుంది. ప్రమాదం జరిగిన స్థలంలో మద్యం సీసాలతో పాటు కాల్చి పారేసిన సిగరెట్ లు కూడా పోలీసులకు లభ్యం కావడంతో వాటి నుంచి క్లూస్ టీం ఆధారాలను సేకరించే ప్రయత్నంలో కేసు దర్యాప్తు మమ్మరంగా కొనసాగుతుంది. ఈ ప్రమాదంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన నిత్యవసర సరుకులు కూడా అగ్నికి ఆహుతి కావడం గమనార్హం. దొంగలు లేదా ఆకతాయిల పని అయితే పాఠశాల లైబ్రరీలో పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం బియ్యం పప్పులు, ఉప్పులు నూనెలు ఎందుకు తగలబెడతారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దొంగల పనే అయితే విలువైన వస్తువులను దొంగలిస్తారని, పాఠశాలకు నిప్పు పెట్టరంటూ పలువురు పేర్కొంటున్నారు. పాఠశాల అగ్నిప్రమాదం వెనుక ఇతర, వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా ఆ దిశగా పోలీసులు దర్యాప్తు జరిపితే నిందితులు బయటపడే అవకాశం ఉందని పలువురు సూచిస్తున్నారు. పాఠశాల ఉన్న పరిధి గరివిడి పోలీస్ స్టేషన్ కి రాగా, పాఠశాలకు సంబంధించిన విద్యాశాఖ విధులు అన్ని చీపురుపల్లి మండల విద్యాశాఖ నుండి నిర్వహిస్తుంటారు. వాస్తవానికి ఆ పాఠశాల చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీలో ఉండేది, అక్కడ నుండి గతంలో అధికారులు కొండ ప్రాంతానికి తరలించారు. విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య ఏమైనా విభేదాలు ఉన్నాయా, లేదా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మధ్య ఏమైనా విభేదాలు ఉన్నాయా, ఈ దశలో కూడా అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉందంటూ పలువురు సూచిస్తున్నారు. ఈ సంఘటన పై మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, విజయ్ కుమార్ లు మంగళవారం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఇదిలా ఉండగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది గోపి గరివిడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన పై హెచ్ఎం గోపి మాట్లాడుతూ సంఘటన ఎలా జరిగిందో తనకే అర్థం కావడం లేదన్నారు. ఆకతాయిలు వదిలి వెళ్ళేసిన సిగరెట్ పీకల కారణంగా ప్రమాదం సంభవించి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాలలో తమకు ఎవరితో విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఘనంగా ముగిసిన సంతాన లక్ష్మీ జాతర

చీపురుపల్లి మార్చి 18 మేజర్ న్యూస్:

పట్టణంలో వేంచేసియున్న శ్రీ శీతలమాత (సంతాన లక్ష్మి) అమ్మవారి 41వ జాతర మహోత్సవం మంగళవారంతో ఘనంగా ముగిసింది. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో శీతల మాత అమ్మవారి జాతర ఆదివారం ప్రారంభమై మంగళవారం అనుపు మహోత్సవంతో ముగుస్తుంది. జాతరలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని జనసేన నేతల విజ్ఞప్తి

విజయనగరం టౌన్ , మార్చి18 , మేజర్ న్యూస్ :

ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటం పక్కనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కి జనసేన నేతలు పాలవలస యశస్వి, గురాన అయ్యలు విజ్ఞప్తి చేయడం జరిగింది. అనంతరం పలు కార్యాలయాల్లో పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జీవరాణి

రామభద్రపురం, మేజర్ న్యూస్

వైద్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జీవరాణి తెలిపారు. మండలంలోని ఆరికతోట, రామభద్రపురం పీహెచ్సీలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆన్లైన్లో కూడా అటెండెన్స్ చూశారు. అనంతరం ఓపీ రిజిస్టర్, ల్యాబ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు అయ్యాయి. మందుల పరిస్థితి గురించి కూడా తనిఖీ చేశారు. వేసవిలో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బకు గురికాకుండాఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆరికతోట పీహెచ్సీలో 4 జ్వరాల కేసులు వచ్చాయని, వీరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం పీహెచ్సీలోని సమస్యలను డాక్టర్ దిలీపుమార్ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరికతోట పిహెచ్సి వైద్యాధికారిణి అపర్ణ, ఈవో మల్లికేశ్వరరావు, పీహెచ్ఎన్ పద్మావతి, ఫార్మాసిస్టు పొట్టా కిశోర్ లు పాల్గొన్నారు.

బాధితురాలు కుమారులకు ఎస్ఐ కౌన్సిలింగ్

రామభద్రపురం, మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గంట నారాయణమ్మ తన కుమారులను పట్టించుకోవడం లేదని సోమవారం కలెక్టర్ గ్రీవెన్ సెల్లో ఫిర్యాదు చేయడంతో మంగళవారం స్థానిక ఎస్ఐ వెలమల ప్రసాదరావు బాధితురాలు కుమారుడలు గంట రామారావు, గంట శంకరరావులు స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వృద్ధురాలైన తల్లిబాగోగులు చూడాల్సిన బాధ్యత కుమారులపై ఉందని, ఆమె అనారోగ్యం పాలైనప్పటికీ కూడా కొడుకులు పట్టించుకోకపోవడం భావ్యం కాదని, ఎస్.కోటలో ఎస్టీవోగా పనిచేస్తున్న రామారావు ఈమెను నిత్యం వేధించడంపై కూడా ప్రశ్నించారు. అయితే ఎస్టీవో రామారావు మాట్లాడుతూ తానెప్పుడు తల్లిబాగోగులు చూసేవాడినని, తన చిన్న తమ్ముడు శంకరరావుతో విబేధాల వలనే తల్లికి దూరమయ్యానని తెలిపారు. ఇప్పటికైనా తల్లిని చూసుకోవాలని సూచించారు. తాను ఎన్ని బాధలు పడింది ఎస్ఐకి వృద్ధురాలు వివరించింది.

మండల ప్రజల సమస్యల పై సిపిఎం నాయకుల పోరుబాట తహసీల్దార్ కి వినతి

లక్కవరపుకోట మార్చి 18 మేజర్ న్యూస్.

మండలములోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై మంగళ వారము సిపిఎం పార్టీ నాయకులు గాడి అప్పారావు తరిని వెంకటరమణల ఆధ్వర్యములో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అధికార్లను కోరారు అలాగే రంగరాయపురం గ్రామములో ప్రభుత్వ రస్తా పోరంబోకు భూమిలో 45 ఏళ్లుగా పాకలు వేసుకుని జీవిస్తున్న 15 పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్ కి వినతి పత్రము అందజేశారు తహసీల్దార్ స్పందిస్తూ వారు దారకాస్తూ చేసుకుంటే పరిశీలించి న్యాయం చేస్తాను అన్నారు అర్హత వున్నా వారికీ ప్రభుత్వ పదకాలు అందించడమే తమ భాద్యత గా అయన పేర్కొన్నారు

మండలంలో రేపటి నుండి ఆధార్ స్పెషల్ డ్రైవ్.

-19-22 మరియు 25-28 మధ్య: ఎపిడీఓ భాస్కర రావు.

మెరకముడిదాం మార్చి 18 మేజర్ న్యూస్.

జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు ప్రకారం మండలం లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ నేటినుండి అనగా 19,20,21,22,25,26,27,28 తేదీలలో నిర్వహించబడుతుందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గొర్లె. బాస్కర రావు తెలిపారు. కొత్తగా జన్మించిన శిశువుల న్యూ ఆధార్ ఎన్రోల్మెంట్, ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్యలో జరగవలసిన మాండేటరీ బయోమెట్రిక్ బయోమెట్రిక్, అలాగే 16నుండి 18 సంవత్సరాల లో జరగాల్సిన మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ చేసుకుంటేనే నీట్ మరియు జె ఈ ఈ లలో విద్యార్థులు ముందుకు వెళ్ళగలరని ఎంపీడీఓ అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఆధార్ మొబైల్ నంబర్ అప్డేట్, ఆధార్ అడ్రస్ లో మార్పులు చేర్పులు, ప్రతి పది సంవత్సరాలకు ప్రతి సిటిజన్ చేసుకోవలసిన ఆధార్ డాక్యుమెంట్ అప్డేషన్ సేవలు ఉంటాయన్నారు. స్పెషల్ డ్రైవ్ కి వెళ్లే ముందు సంబంధిత కార్యదర్శి లను సంప్రదించి వారు చెప్పిన డాక్యుమెంట్లను తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుతం మెరకముడిదాం, సాతామవలస గ్రామ సచివాలయాలకు అధార్ నమోదు కిట్లు వచ్చాయని వీటి ద్వారా మండలంలో 18 సచివాలయాల కు తేదీలు వారీగా స్పెషల్ డ్రైవర్ క్యాంపులు ఉంటాయన్నారు.19న గర్భాం, మెరకముడిదాం, సాతామువలస 20న భైరీపురం, సోమలింగాపురం, భీమవరం 21న చెల్లాపురం, కొండలావేరు, రాచగునాం 22న చినబంటుపల్లి, ఉత్తరావల్లి, గరుగుబిల్లి 25న ఊటపల్లి, రామాయవలస, పెదపూతికవలస 26న పులిగుమ్మి, బుధరాయవలస, గొల్లల వలస 27న ఇప్పలవలస, కొర్లాం, యాడిక గొల్లలవలస, 28న నరసయ్యపేట,జి. మర్రివలస, సిరిదేవిపురంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం జరుగుతుందని తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దర్ ప్రసాద రావు

లక్కవరపుకోట మార్చి18, మేజర్ న్యూస్:

మండలములోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యములో రెవిన్యూ సిబ్బంది కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా మంగళ వారం ఈ చలివేంద్రం ని తహసీల్దార్ ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేసారు వేసవి అధికంగా వుందని కార్యాలయాన్ని వచ్చే వారు ఇబ్బంది పడకుండా ముందస్తు గా ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని అయన అన్నారు ప్రతి రోజు చల్లటి మంచి నీరు ఇక్కడ అందుబాటులో ఉంచుతామని దాహార్తి తీర్చుకోదలచిన వారు ఈ చలి వేంద్రాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో డి టి రమేష్ ఆర్ ఐ సన్యాసిరావు సీనియర్ అస్సిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ వి ఆర్ ఓ లు సిబ్బంది పాల్గొన్నారు

శ్రీ ధన్వ%శీ%తరి నారాయణ హెూమం కరపత్రాలు విడుదల

విజయనగరం టౌన్ , మార్చి 18, మేజర్ న్యూస్:

సర్వరోగాలను హరించే శ్రీ ధన్వ%శీ%తరి హెూమం మొట్టమొదటిసారిగా విజయనగరంలో ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్ట్ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (పండు)తెలిపారు. మంగళవారం గ్రూప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బొడ్డు పండు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం విశ్వశాంతి కోసం హెూమం నిర్వహిస్తున్నట్లు, శ్రీ ధన్వ%శీ%తరి హెూమం లో పాల్గొనడం వలన సమస్త రోగనివారణ కలిగి, ప్రజలు ఆరోగ్యంతో జీవిస్తారని అన్నారు. మార్చి 27 వ తేదీ గురువారం కొత్తపేట శ్రీమన్నార్ రాజగోపాల స్వామి వారి దేవాలయం వద్ద హెూమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 60మంది రుత్విక్కులు, 162 మంది దంపతులు సమక్షంలో హెూమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సురేష్, రమేష్, గోపాల్, జగదీశ్, కొప్పరపు కృష్ణ, రవ్వా వెంకటేశ్వర్రావు, నారాయణం లక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాలీ స్థలాల పన్ను వసూలు పై కొరడా జులుషిస్తున్న మున్సిపల్ కమిషనర్

బొబ్బిలి మార్చి 18: మేజర్ న్యూస్:ః

పన్నుల వసూళ్లలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కి మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి పలు సూచనలు చేశారు.అనంతరం ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో ఇంటి పన్నులు మరియు కుళాయి పన్నుల వసూళ్లలో భాగంగా కోరాడ వీధి సచివాలయ పరిధిలో జరుగుతున్న పన్నుల వసూళ్ళలో పాల్గొని రూ. 60,000/- లు వసూలు చేయడం జరిగింది. ఎలక్ట్రికల్ ఆఫీస్ వెనుక మరియు రాజమహల్ ఏరియాలో సుదీర్ఘకాలంగా బకాయి ఉన్న ఖాళీ స్థలములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగినది. మొండి బకాయి దారులపై పురపాలక సంఘ చట్టం అనుసరించి చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సచివాలయ ఇన్చార్జి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ ఆఫీసర్ వారు పాల్గొన్నారు.సకాలంలో పన్నులు చెల్లించండి- పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించండి అని తెలిపారు.

ఖాదర్ బాబా దర్బార్ లో..17 వ రోజు ఇఫ్తార్..!

విజయనగరం టౌన్, మార్చి 18, మేజర్ న్యూస్ :

హృదయ ప్రక్షాళన కోసం ఉపవాసం అవసరమని సూఫీ మార్గ నిర్దేశకులు డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ సందేశమిచ్చారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని విజయనగరం బాబామెట్టలోని సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి హుజూర్ హజరత్ బాబా సయ్యద్ ఖాదర్ అవులియా వారి సూఫీ క్షేత్రంలో ప్రతీ దినం రంజాన్ ఉపవాస దీక్షాపరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత ఘనంగా జరుగుతోంది. బాబా ఖాదర్ షా దర్గా దర్బార్ ముతవల్లి(ధర్మకర్త) మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ(ఖలీల్ బాబు) సారధ్యంలో ప్రతీ దినం సాయంత్రం ఏడు గంటల నుంచి ఈ ఇఫ్తార్ విందు మొదలవుతోంది. అందులో భాగంగా మంగళవారం పవిత్ర రంజాన్ మాస 17వ రోజు ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఖలీల్ బాబు తనయుడు మోహమ్మద్ అహమ్మద్ బాబు ఉపవాస దీక్షాపరులకి ఆత్మీయతతో వడ్డన చేశారు. తదనంతరం పరిసర ప్రాంత ప్రజలు, భక్తులకు ఖాదర్ బాబా వారి అన్న సమారాధన నిర్వహించారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ర్యాలీ:-సిపిఎం నాయకులు

బొబ్బిలి మార్చి 18: మేజర్ న్యూస్:

విద్యుత్ తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో పాకివీధిలో ఉన్న బిల్లులు దగ్ధం చేసి మంగళవారం నిరసన తెలిపారు .ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణగా శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్-ప్రజలకు 'శక్తి మొబైల్ యాప్' వట్ల జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు

విజయనగరం క్రైమ్, మార్చి 18, మేజర్ న్యూస్:

మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్ ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని, తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 18న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు పోలీసుల సేవలను సులువుగా పొందేందుకు, వారికి అవసరమైన రక్షణ చట్టాలను, పోలీసు స్టేషను ఫోను నంబర్లు, మొబైల్ యాప్ నుండే ఫిర్యాదు చేసే అవకాశం, నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలికౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను శక్తి మొబైల్ యాప్లో నిక్షిప్తం చేసి, మొబైల్ యాప్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారంను అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేసినా, వారున్న లొకేషను, 10 సెకన్ల ఆడియో, వీడియోలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని,తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లులో వేచిఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీసు స్టేషన్లు ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లుఅందుబాటులో ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగాఅవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ బృందాలకు ఎస్ఐలు నాయకత్వం వహిస్తున్నారని, శక్తి టీమ్స్ మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, మార్చి 18, మేజర్ న్యూస్:

పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈఈ పి. త్రినాథ్ రావు కోరారు. మంగళవారం నెల్లిమర్ల నగపంచాయతీ పరిధి జరజాపుపేటలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి పొందడానికి ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం దోహదపడుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందే అవకాశం ఉందని చెప్పారు. వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో ఇప్పుడు సోలార్ రూఫెప్ పథకం సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చిందన్నారు. రోజుకూ పెరిగిపోతున్న విద్యుత్ బిల్లుల సమస్యకు పరిష్కారం చూపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎఈ, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి,పాండ్రింకి సత్యనారాయణ, నాయకులు నల్లి శేఖర్, ఎం.ఎం నాయుడు, మద్దిల వాసు, తుమ్ము వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సిటీయూలో మోడల్ యూత్ పార్లమెంట్

విజయనగరం టౌన్ , మార్చి18 , మేజర్ న్యూస్ :

సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మంగళవారం యూజీసీ ఆదేశాల మేరకు యువమంథన్– మోడల్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. "వికసిత్ భారత్: కెరీర్ డెవలప్‌మెంట్, ఎంట్రప్రెన్యూర్షిప్, మరియు ఎంప్లాయ్మెంట్" అనే ప్రధాన అంశంపై విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమం యువతను పాలసీ చర్చల్లో పాల్గొనడానికి ప్రోత్సహించడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, విమర్శనాత్మక ఆలోచనను ప్రేరేపించడం, పరిపాలనా వ్యవస్థపై అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలతో నిర్వహించబడింది. విద్యార్థులు.. సభ్యులు ,స్పీకర్, కార్యదర్శి వంటి భూమికలను పోషించి చర్చలను ఉత్సాహంగా, ప్రభావవంతంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాన్సాస్ కరస్పాండెంట్ ప్రొ. కె.వి. లక్ష్మీపతి రాజు హాజరై యువత దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలనీ, చట్ట సభ లలో తమ వా వాణిని వినిపించి నపుడే సమ సమాజ అభివృద్ధి సాధ్యమని వివరించారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొ. తంత్రవాహీ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలనే విద్యార్థుల అభిలాషను అభినందించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్, అవార్డు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హ్యూమానిటీస్ %ఉ% సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎం. శరత్ చంద్ర బాబు, మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, డా. కుసుమ్, డా ప్రమాచటర్జీ డా నగేష్, డా. ఎన్ వి ఎస్ సూర్యనారాయణ, వివిధ విభాగాల అధ్యాపకులు హాజరయ్యారు.

3వేలు కేజీలు బిడిఎఫ్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నెల్లిమర్ల, మార్చి 18, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల సమీపంలోని సారిపల్లి జంక్షన్ వద్ద మంగళవారం అక్రమంగా పీడీఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ బి గణేష్ తెలిపారు. సదరు వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా (60 బస్తాలు) 3వేల కేజీలు బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, బియ్యం ఉన్న వ్యాన్ సీజ్ చేసినట్లు చెప్పారు.

టీచర్లకు సవాలు విసిరిన 'పుష్ప

మార్చి 18, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ... ఈ రోజు సామాజిక మాధ్యమాల్లో ఒక ఫోటో చక్కర్లు కొడుతుంది. అందులో ఒక విద్యార్థి స్కూల్ లో గోడ పైన ఈ విధంగా వ్రాశాడు %ౌ ఆంధ్రప్రదేశ్ లో సాధారణంగా టీచర్ల యూనియన్ లు అంటే అన్ని రాజకీయ పార్టీలకు భయమే ! గత ప్రభుత్వ హయాంలో షాడో సిఎం గా అధికారం చెలాయించిన ' సజ్జల ' పై ఉపాధ్యాయులు ' వాడెవ్వడు వీడెవ్వడు సజ్జల గాడెవ్వడు ' అంటూ పాటలు పాడి , తొడ గొట్టిన ఉపాధ్యాయులకు .... నేడు వారి విద్యార్థి రూపంలో ఉన్న ఒక ' పుష్ప ' సవాలు విసిరాడు! ' పుష్ప ' సినిమా లో చిత్తూరు కు చెందిన పుష్ప %ౌ% గంధపు చెక్కల స్మగ్లింగ్ చేస్తానని సవాలు విసిరితే బీ శ్రీకాకుళం కు చెందిన ' కాపీల పుష్పరాజ్ ' కాపీ ల గురించి టీచర్లకు సవాలు విసిరాడు. విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయ వర్గం అంటే ముచ్చెమటలు వస్తాయి ! 2007 లో అప్పటి ఒక జిల్లా కలెక్టర్ ను ' ఒంగో బెట్టి గుద్దుతాము ' అన్న ఉపాధ్యాయ వర్గం .... నేడు ' కాపీ ల పుష్పా ' కు దాసోహం అవుతుందా ? (లేక) కాపీల పుష్పరాజ్ ను పరీక్షా హాలులో మెడతిప్పకుండా కూర్చో బెట్టి ఒంగోబెడుతుందా ? మనం వేచి చూడాల్సిందే! కాపీల ' పుష్ప ' గోడమీద రాసిన దాంట్లో ' తెలుగు లో 4 తప్పులు ' ఉన్నాయి. ఇంగ్లీష్ లో %ఱఅజఱఅస్త్రఱఅశ్రీఖ్‌శీతీఱ% అని వ్రాశాడు... ప్రబుద్ధుడు ! ఇటీవల పాఠశాల విద్యాశాఖలో ఒక ఉన్నతాధికారి ఒకరు ... రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుంది కదా! దానికి మన యువత ను సిద్ధం చేయాలంటే ' బడిలో నిర్బంధ ఇంగ్లీష్ మీడియం ' తప్పనిసరి అని వాదిస్తూ.. ప్రచారం చేస్తున్నారు ! అయ్యా ఈ కాపీ ల పుష్పరాజ్ ది కూడా ఇంగ్లీష్ మీడియమే ! ఇన్విజిలేటర్ అనే స్పెల్లింగ్ కూడా సరిగా రాదు!(అయినా మన పుష్పా కు ...రేపు జరగబోయే ఇంగ్లీష్ పరీక్షలో 100 కి 95 పై చిలుకు మార్కులు తెప్పిస్తారు ... మన ఉపాధ్యాయ వర్గం, పాఠశాల విద్యాశాఖ! ఎందుకంటే అది వారి బాధ్యత !) ఇంగ్లీష్ మీడియం నైపుణ్యం తెప్పిస్తుందా ? పాత చిత్తూరు జిల్లాలోని ' శ్రీ సిటీ ' ఇండస్ట్రియల్ టౌన్షిప్ లో పనిచేసే వర్కర్స్ లో ఎక్కువమంది తెలుగు వారా ? (లేక) తమిళ్ వారా ? ఇంగ్లీష్ మీడియం లో చదవడం వలన తమిళులకు శ్రీసిటీ లో ఎక్కువ ఉద్యోగాలు వచ్చాయా ? (లేక) మన తెలుగు వాళ్ళకన్నా తమిళులకు మంచి నైపుణ్యం ఉండటం వలన... వారు మన ఉద్యోగ అవకాశాలు కూడా అంది పుచ్చుకున్నారా ?? కాపీల 'పుష్ప ' సవాలు విసిరింది %ౌ% టీచర్ల కు మాత్రమే కాదు ! అది మొత్తం విద్యాశాఖకు విసిరిన సవాలు ! ఇందులో ఎవరు గెలుస్తారో వేచిచూద్దాం!

రేగాలమ్మతల్లి పండుగకు పెద్ద ఎత్తున తరలివచ్చిన బందువులు, భక్తులు

-15 సంవత్సరాల అనంతరం పండుగ తేవడంతో కిటకిట లాడిన వీధులు -శివ్వా%శీ%లో ఘనంగా రేగాలమ్మ తల్లి అమ్మవారి పండుగ -రేగాలమ్మతల్లి అమ్మవారి ఘటాలు తిరువీధి మహోత్సవం -అమ్మవారి ఘాటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు -గ్రామదేవత పండుగ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు

గరుగుబిల్లి, మార్చి 18,మేజర్ న్యూస్:

మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరేగాలమ్మ తల్లి గ్రామదేవత పండుగకు పలు ప్రాంతాల నుంచి మంగళవారం పెద్ద ఎత్తున బంధువులు, భక్తులు, తరలి వచ్చారు. దాదాపు 15 సంవత్సరాల అనంతరం శ్రీరేగాలమ్మ తల్లి అమ్మ వారి పండుగను గ్రామస్తులు తేవడం తో ఇటు బంధువులు, అటు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో గ్రామంలోని ఆయా వీధులు కిట కిటలాడాయి. ఆయా వీధులు బంధువులు,భక్తులతో జనసంద్రంగా మారింది. ఈసందర్భంగా గడిచిన కొద్ది రోజుల నుంచి గ్రామంలో అమ్మవారి ఘటాలు తిరువీధి మహోత్సవము నిర్వహించారు. అమ్మవారి ఘటాలు తిరువీధి మహోత్సవ%శీ% సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవత పండుగ సందర్భంగా బంధువులు, భక్తులు, అధిక సంఖ్యలో తరలి వచ్చారు.అదే విధంగా శ్రీరేగాలమ్మ తల్లి గ్రామ దేవత పండుగ సంద ర్భంగా పలు సాంస్కృతిక కార్య క్రమాలు జరిగాయి. బుధవారం శ్రీరేగాలమ్మ తల్లి అనుపు పండుగను నిర్వహిస్తున్నారు.

ఏపీ లెజిస్ట్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ -2025 లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం, మార్చి 18, మేజర్ న్యూస్:

ఏపీ లెజిస్ట్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ 2025 విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(%ూూూ%) ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి ఒత్తిడి తగ్గేందుకు ఈ క్రీడా పోటీలు దోహదపడతాయని, అందువల్ల అందరూ స్నేహభావంతో కలిసిమెలిసి ఇటువంటి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని శంకర్ తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో సభ్యులందరూ పాల్గొంటారు.

హై రిస్క్ కేసులు ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించాలి

-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ భాస్కరరావు -స్టాఫ్ నర్సులకు శిక్షణా ధృవ పత్రాలు అందజేసిన డిఎం%ఉ%హెచ్ఓ

పార్వతీపురం,మార్చి18, మేజర్ న్యూస్ :

పిహెచ్సీ ల్లో సాధారణ ప్రసవాలు మెరుగు పడేందుకు శిక్షణ సద్వినియోగం చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్టాఫ్ నర్సులకు సూచించారు. సాధారణ ప్రసవాలపై రీ ఓరియంటేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న స్టాఫ్ నర్సులకు ఆరోగ్య కార్యాలయంలో మంగళవారం డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ధృవ పత్రాలను అందజేశారు.బ్యాచ్ ల వారీగా పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు నిర్దేశించిన ఎఎస్బిఏ (స్కిల్డ్ బర్త్ అటెండెంట్) శిక్షణా కార్యక్రమం లో మొదటి బ్యాచ్ కి గత నెల 24 న ప్రారంభించి ఈ నెల18 వరకు 21రోజులు జిల్లా ఆసుపత్రిలో,ఆరోగ్య కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో గైనకాలజిస్ట్ లు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. గర్భదారణ ,ప్రసవం,ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలను నివారించడంలో నైపుణ్యతనుపెంపొందించడం,ప్రసవానంతరం కాలంలో గర్భిణీ,బాలింత,శిశువులకు ప్రాథమిక మరియు అత్యవసర సంరక్షణ అందించడం,హైరిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించి ప్రమాదకర పరిస్థితులకు దారి తీయకుండా సురక్షిత సాధారణ ప్రసవం మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మాతా,శిశు మరణాలు నివారించడం, పిహెచ్సీ ప్రసవాలు మెరుగు పర్చడం శిక్షణ ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా ఎం. వినోద్ కుమార్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సి ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై సైకిల్ ర్యాలీ

కసింకోట, మార్చి 18,మేజర్ న్యూస్

వ్యతిరేక కార్యక్రమాలపై సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సి ఎస్ ఎఫ్ జవాన్లతో కసింకోటలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణకై సముద్ర తీర ప్రాంతంలో సంఘవిద్రోహ శక్తుల నుండి దేశాన్ని కాపాడే ఉద్దేశంతో సి ఐ ఎస్ ఎఫ్ పోలీస్ బలగాలతో ర్యాలీ మంగళవారం కసం కూడా చేరుకుంది. కసింకోట శ్రీ నూకంబిక ఆలయ వద్ద నుండి 80 మంది సిఐఎస్ఎఫ్ జవానులతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక డి పి ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ ఉమా శంకర్, శివ సంఘీభావం తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్ తిరుపతి రావు, యశోద ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ అధికారులు మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంలో సంఘ విద్రోహ శక్తుల నుండి దేశానికి ప్రమాదం జరగకుండా అప్రమత్తం చేయడానికి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సైకిల్ ర్యాలీ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు కొనసాగుతుందని కిలోమీటర్ల దూరం సైకిల్ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ అధికారులు సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ వాజ్పేయి, డిప్యూటీ కమాండర్ ఎస్ కే సాహు, అసిస్టెంట్ కమాండర్ అమిత్ కుమార్, ఇన్స్పెక్టర్ కే కుమార్, ఏఎస్ఐ పీవీ వి కె రావు, హెచ్ సి కరణం రాజు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సుందరపు ఆదేశాలతో- కష్టం రాజు కాలువ పనులు

మునగపాక మార్చి 18 మేజర్ న్యూస్

మండలంలో అరబు పాలెం గ్రామంలో కష్టం రాజు కాలువ పూడుకుపోవడంతో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో ఏషియన్ పెయింట్ వారి సహకారంతో కాలువ తవ్వకం పనులను మంగళవారం మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, మండల జనసేన ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఏవి సత్యనారాయణ,సర్పంచ్ బొడ్డెడ శ్రీనివాసరావు లు కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు, జనసేన పార్టీ నాయకులు ఎల్లపు సంతోష్ కుమార్, కొయిలాడ గంగాధర్ పర్యవేక్షణలో జరుగు ఈ కాలువ తవ్వకం పూర్తి అవుతే సుమారు 100 ఎకరాలు సాగునీరు పుష్కలంగా అందుతుందని, దీనితో రైతులు పంటలు పండించుకునే విధంగా జీవనం సాగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో కనితి శ్రీను, ఎలక రవి శ్రీను, కాకి రమణబాబు, పోలవరపు దుర్గా వంశీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ- ఈ కేవైసీ చేయించుకోవాలి- తహసిల్దార్ ఆదిమహేశ్వరరావు

మునగపాక మార్చి 18 మేజర్ న్యూస్

మండలంలో ఉన్న అన్ని గ్రామాల రేషన్ కార్డులు యజమానులకు తెలియజేయునది ఏమనగా ఐదు సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల ప్రతి ఒక్కరు చౌక దుకాణదారులు (రేషన్ డీలర్) వద్దకు వెళ్లి ఆధార్ ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలని మండల తహసీల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు తెలిపారు, 31 3 2025 తేదీలోపు ఈ కేవైసీ చేయించుకోవాలని, చేయించుకోలేని వారికి తేదీ 01-04-2025 తర్వాత నిత్యవసర సరుకులు ఇవ్వబడవని తహ సిల్దార్ ఎస్ ఆది మహేశ్వరరావు తెలిపారు, ఈ అవకాశాన్ని రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు

అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారు మరియు అనకాపల్లి జిల్లా అధికారులతో కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జ్ వద్ద మహిళా శరీర భాగాలు లభ్యమైన ప్రదేశాన్ని వీక్షించారు.

- అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జి క్రింద గుర్తుతెలియని మహిళా శరీర భాగాలు లభ్యమయ్యాయి. ఈ ఘోరమైన ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి కేసును నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.



కశింకోట, (బయ్యవరం) మార్చి18:

ప్రాథమిక విచారణలో భాగంగా, గుర్తుతెలియని మహిళను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆమె శరీరా భాగాలయిన, నడుము క్రింద భాగం (రెండు కాళ్లు) మరియు ఒక చెయ్యి వేరు చేసి, దుప్పట్లో చుట్టి పడేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారు శరీర బాగాలు లభ్యమైన ప్రదేశాన్ని సందర్శించి , ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జిల్లా అధికారులతో సమీక్షించి, సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్క జిల్లాలకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలు, స్థానికుల సమాచారాన్ని విశ్లేషించి, నిందితులను గుర్తించే చర్యలు చేపట్టామన్నారు.అనుమానాస్పద వ్యక్తుల సమాచారం, ఈ ఘటనకు సంబంధించి ఏదైనా ఆధారాలు తెలిసినవారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని మరియు ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు సెల్ నెంబర్ 94407 96088 లేదా డయల్ 100/112 అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ దారుణమైన సంఘటనపై జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నిందితులు గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య గమనిక: దయచేసి మీ పరిసరాల్లో ఈ కేసుకు సంబంధించి ఏవిధమైన సమాచారం గాని, అదృశ్యమైన మహిళ యొక్క వివరాలు గాని తెలిసిన వారు తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం తెలియచేయాలని అన్నారు.మహిళ మృత దేహం వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటాయన్నారు. శరీర భాగాలపై ఉన్న గుర్తులు: 1. కుడి తొడపై 1.5 అంగుళాల నల్ల మచ్చ 2. వెండి తొడుగులు (%శీవ తీఅఅస్త్రం) 3. తెలుపు ఛాయ కలిగిన మహిళ 4. కుడి చేతి మణికట్టుపై టాటూ 5. 4 బంగారు రంగు గాజులు అనంతరం ఇంచార్జ్ ఎస్పీ గారు ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీ ని సందర్శించి మహిళ శరీర భాగాలను పరిశీలించి, వైద్యులతో సమీక్ష జరిపారు.జిల్లా ఇన్చార్జి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారితో పాటు అదనపు ఎస్పీలు శ్రీ ఎం.దేవప్రసాద్, శ్రీ ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, విజయ్ కుమార్, అశోక్ కుమార్, కోటేశ్వరరావు, పైడుపునాయుడు, అప్పలరాజు మరియు అప్పలనాయుడు తదితర అధికారులు వెంట ఉన్నారు.

కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ..
- సమన్వయ కర్త బగ్గు అర్చన.

నరసన్నపేట మార్చి 18 మేజర్ న్యూస్:

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాలు మేరకు నరసన్నపేట నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బగ్గు అర్చన సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్థానిక నరసన్నపేట ప్రజా సదన్ లో క్లస్టర్ -3 ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పట్టణ పరిధిలో గల బూత్ ఇంచార్జతో నిర్వహించిన సమావేశంలో బూత్ ఇంచార్జకు పార్టీ సభ్యత కార్డు బాక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పిలుపు మేరకు పట్టణం పరిధిలో సభ్యత్వ నమోదులో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు,మహిళ సోదరిమనులకు, యువతకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరి కష్టాల్లో పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుంది అని అన్నారు.ఈకార్యక్రమంలోరాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణనాయుడు ,క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టి బాబు , యూనిట్ ఇంచార్జ్ కోరాడ రాంచంద్రం , ఊన్న పెద్దబాబు రాజేశ్వరి , పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు , రెడ్డి సతీష్ , పార్లమెంట్ పార్టీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష , ఉపసర్పంచ్ సాసుపల్లి క్రిష్ణ బాబు , వార్డ్ సభ్యులు బోయిన సతీష్ , గోలివి రామారావు, బత్కాల గోపి, మరియు బూత్ ఇంచార్జు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన - కె.కె రాజు



అక్కయ్యపాలెం మార్చి 18 మేజర్ న్యూస్

విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు వారి చిన్న కుమార్తెతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసారు

గాంధలో తాగునీటి సౌకర్యం కల్పించాలి.
-సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స.

దుంబ్రిగుడ, మార్చి18, మేజర్ న్యూస్:-

మండలంలోని కితలంగి పంచాయతీ మారుమూల గ్రామమైన గాందలో తాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్ప నర్స డిమాండ్ చేశారు. సిపిఎం చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం కితలంగి పంచాయతీ గాంధ గ్రామంలో సందర్శించి ప్రజలతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని, కాలి బిందెలతో రోడ్డుపై ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధ గ్రామంలో 70 కుటుంబాలు ఉండగా సుమారు 350 మంది జనాభా కలిగి ఉన్నారని, మంచినీరు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని చెప్పారు.ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని తక్షణమే మంచినీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రోడ్డు సౌకర్యం కూడా లేనందున మధ్యలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఐక్యంగా ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అపార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.బి. పోతురాజు, ఆ పార్టీ నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షులుగా మస్తాన్.

వి మాడుగుల మేజర్ న్యూస్.

మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షులుగా మస్తాన్ నియమిస్తూ నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ జిల్లా వక్స్ బోర్డ్ కార్యాలయంలో జిల్లా అధికారి అహ్మద్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందజేశారు. రాష్ట్ర వోక్స్ బోర్డ్ కార్యాలయం నుండి ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మస్తాన్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి సహకారంతో మాడుగుల జామియా మసీదు అభివృద్ధి మరియు స్థానిక ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాను. ఆయన అన్నారు

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి

మార్చి 18,మేజర్ న్యూస్:

బిల్లులు చేల్లించ క పోతే ఏమి తిని పనిచేయాలి మేజర్ న్యూస్ విమాడుగుల మాడుగుల మండలంలోని వల వల్లపురం ఘా టి రోడ్డు కాలువ పనిలో పనిచేస్తున్న. గమే లాలు పట్టుకోని విసూత్న రీతిలో నిర్సనతెలిపారు, రెండు నెలల నుండి బిల్లులు చేల్లించక పోవడం పై అగ్రహం వ్యక్తం చేసారు,సమ్మర్ అల వెన్సు ఫెసిప్పులు పెండింగ్ భకాయిలు చేల్లింపులు చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉప అధ్యక్షులు ఇరట.నరసింహమూర్తి. కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడారు,పెండింగ్ బకాయిలు చేల్లింపులు సమ్మర్ అల వెన్సులు ఫెసిప్పులు ఇవ్వక పోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తెలిపారు,వ్యవసాయ కార్మికులు పనులు లేక ఉపాధి పనులు లేక ప్రతి రోజు వేలాది మంది ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వందలాది మంది సుదీర ప్రాంతాలకు నెలలు తర బడి వలసలు పోతున్నారని తెలిపారు. ప్రమాదంలో ప్రతి నిత్యం పదులు సంఖ్యలో కూలీలు. చని పోతున్నారని అన్నారుపేదల కోసం తెచ్చిన ఉపాధి హామీ చట్టం అమలు చేయడంలో చాలా లోపాలు న్నాయని తెలిపారు కుటుంభం లో ముగ్గురు, నలుగురు పని చేయడం వల్ల 100 రోజులు త్వరగా పూర్తి అవుతున్నాయని తెలిపారు ఎండకాలం లో నేల గట్టిగా మారి కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు.గతంలో ఇస్తున్న సౌకర్యాలన్ని ఆపే శారని తెలిపారు. 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు,పెంచాలని సమ్మర్ అల వెన్స్ 30% కలపాలని ప్రతివారం పే స్లిప్పు, పనిముట్లు, మంచినీళ్ళ కు రూ.5/-లు ఇవ్వాలి. మేట్ల కు ప్రతి కూలి పై రూ.5/-లు ఇవ్వాలని.ఉపాధి హామీలో యంత్రాలు, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి. వ్యవసాయానికి అనుసంధానం చేయరాదని అవినీతిని అరికట్టాలని.మస్టర్ల ను ఉపాధి సిబ్బందికి మాత్రమే ఇవ్వాలని రాజకీయ జోక్యం ఉండరాదని,వలస కార్మికులకు గుర్తింపు కార్డు లిచ్చి ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం,గ్యాస్ బండ అందించాలని.ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు భీమా సౌకర్యం రూ.25 లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలని. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.12000/-లు కూలి బందు పథకం క్రింద నగదు ఇవ్వాలని.3 సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి 6 లక్షల నగదుతో పాటు ప్రతి దళిత కాలనీకి 2 ఎకరాల భూమి స్మశాన స్థలం కు ఇవ్వాలని వారు తెలిపారు ఈకార్యక్రమంలో కాకర దేవి. కోటిని లక్ష్మి. కోటిని సత్యవతి. గొల్ల విల్లి కోటమ్మ. కోమరి సూరిబాబు. అదిక సంఖ్యలో కూలీలు పల్గొన్నారు

మూడో రోజు కొనసాగుతున్న ఆక్రమణలు తొలగింపు..

నరసన్నపేట మార్చి 18 మేజర్ న్యూస్ :

నరసన్నపేట ప్రధాన రహదారి ఆక్రమణల తొలగింపు ప్రక్రియ మూడో రోజు కూడా కొనసాగింది. మేజర్ పంచాయతీ సిబ్బంది జెసిబి సహకారంతో ప్రధాన రహదారి కాలువకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగించారు. రోడ్డు ఆక్రమణలపై కొంతమంది వ్యాపారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగేటట్టు కనిపిస్తుంది. రోడ్డు ఆక్రమణల తొలగింపు పట్ల స్థానిక ప్రజలు ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సాంప్రదాయ ఆహార పంటలతో ఆరోగ్యం
- సాంప్రదాయ ఆహార పంటలతో ఆరోగ్యకరంగా ఉండడానికి దోదపడుతుందని ఎంపీడీవో ప్రేమ్సాగర్ అన్నారు.

దుంబ్రిగుడ, మార్చి 18, మేజర్ న్యూస్:-

మండలంలోని లక్కలో సీపీఎఫ్ సంస్థ ఆధ్వర్యాన ఆదివాసీ సాంప్రదాయ ఆహార పంటల పండుగను నిర్వహించారు. చిరు, తృణధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలతో చేసిన పిండి వంటకాలతోపాటు అటవీ ఫలసాయలు, దుంపలు, ఆకుకూరలు, ఔషధ వనమూలికల ప్రదర్శనను చేపట్టారు. సాంప్రదాయ బద్ధంగా పండించే దినుసులలో పోషకాలు ఉంటాయని సీపీఎఫ్ సంస్థ పీఓ నాగమణి అన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయలు, సాంప్రదాయ పంటల సాగుకు ఊతమివ్వాలని ఆమె కోరారు. అనంతరం సంగీత వాయిద్య పరికరాలను గ్రామస్థులకు అందజేశారు. చింతూరు, భద్రచలంకు చెందిన ఆ సంస్థ ప్రతినిధులు రాము, పీసీలు గాసినాయుడు, కమల, సీసీలులక్ష్మి, మాలతి, గిరిజనులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో మినీ వాన్స్ ట్రాన్స్పోర్ట్ స్టాండ్ ప్రారంభం

తగరపువలస, మార్చి 18, మేజర్ న్యూస్ :

సిఐటియు ఆధ్వర్యంలో తగరపువలస శివాలయం ఎదురుగా మినీ వాన్స్ ట్రాన్స్పోర్ట్ స్టాండ్ నూతనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ మోటార్ వెహికల్స్ చట్టాల్లో మార్పులు అవసరమని ఇన్సూరెన్స్ ఎఫ్ సి ఫీజులు అధికంగా వసూలు చేయడం అన్యాయమని, ఫీజులపై పెట్టినటువంటి షరతులను వెనక్కి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ కార్మికులపై మోటారు వాహనాలపై షరతులు వెనక్కి తీసుకోవాలని, బ్రేక్ ఇన్స్పెక్టర్లు పోలీసులు వేధింపులు ఆపాలని, డీజిల్ ధరలు తగ్గించా కార్మికులను ఆదుకోవాలని, మోటార్ కార్మికులకు కనీస భద్రత కల్పించాలని, ఇల్లు స్థలాలు కేటాయించాలని,వాహనాలు కొనుక్కోవడానికి బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించాలని పై సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి రాబోయే రోజుల్లో మోటార్ కార్మికుల వ్యతిరేక విధానాలపై అందరూ ఐక్యంగా ఉద్యమించి పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు నాయకులు అప్పలనాయుడు అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులు ఎస్. వెంకట సత్యం, ప్రధాన కార్యదర్శి వై. సూరిబాబు, కోశాధికారి అరే అప్పలరాజు ఇతర కార్మికులు నూతన మినీ వ్యాన్ స్టాండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు ఉ. 8 నుండి 12 గంటల వరకు పిడి బి. శాంతి శ్రీ

శ్రీకాకుళం,మార్చి,18, మేజర్ న్యూస్:

అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయని మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు బి. శాంతి శ్రీ తెలిపారు. వేసవి దృష్ట్యా మార్చి నెల 18వ తేదీ నుండి మే నెల 31వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలు సమయం మార్చినట్లు పేర్కొన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు వేడి ఆహారం ఇచ్చి పిల్లలను వారి వారి గృహాలకు పంపాలని ఆమె తెలిపారు.

కంప్యూటర్ శిక్షణను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
-జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్

శ్రీకాకుళం,మార్చి,18, మేజర్ న్యూస్:

ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వస్తున్న సాంకేతికతను అలవర్చుకొని నైపుణ్యాభివృద్ధి చేసుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా కార్యాలయాలకు ఉపయోగపడే ఆర్టిఫిషియల్ ఇంటిలిన్స్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఎక్సెల్ షీట్స్, తదితర వాటిపై కంప్యూటర్ లో శిక్షణ తీసుకొని సాంకేతికత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు.

అత్యవసర సమాచార సేకరణ కోసం మొబైల్ ఏర్పాటు

-ప్రసూతి విభాగాధిపతి డా. డి.పార్వతి

శ్రీకాకుళం,మార్చి 18,మేజర్ న్యూస్:

మంగళవారం స్థానిక సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి, ప్రసూతి విభాగంలో అత్యవసర సమాచార సేకరణ కొరకు ఓ నూతన కార్యక్రమాన్ని ప్రసూతి విభాగాధిపతి డా. డి.పార్వతి వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలమురళి కృష్ణ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకటాచలం చేతులపై మొబైల్ నంబర్ " ఓపెన్ చేయడం జరిగినది. ఈ ఫోన్ నంబర్ ద్వారా పల్లె ప్రాంతాల నుండి అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలను రిఫర్ చేసేటప్పుడు ఆ సంబంధిత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ఆ రోగి ఆరోగ్య పరిస్థితిని, ప్రథమ చికిత్స, రక్తం గ్రూపు అండ్ మోతాదు సమాచారాన్ని ముందస్తుగా చేరవేయడం ద్వారా ఆ గర్భిణీ స్త్రీలను, నవజాతాశిశు మరణాలను తగ్గించుటకు ఈ ఫోన్ నంబర్ కార్యక్రమం (అత్యవసర సమాచార సేకరణ కార్యక్రమం) ద్వారా ఎంతో తోడ్పడుతుందని ప్రారంభించారు. ఈ ఫోన్ నంబర్ ను డిఎం హెచ్ఓ ఆఫీస్ ద్వారా అన్ని సిహెచ్ సి లకు అందిస్తామని డిసిహెచ్ఎస్ డా.కళ్యాణ్ బాబు తెలిపారు. ముఖ్యంగా ఐరిస్క్ ప్రొగ్రామ్ మహిళలకు త్వరితగతిన సేవలందించి జిల్లాలో ప్రసూతి మరణాల రేటును తగ్గించవచ్చునని, ప్రసూతి విభాగాధిపతి డా. డి.పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనిక్ ప్రసూతి విభాగంలో ఉన్న డాక్టర్లు, స్టేప్ నర్సులు పాల్గొన్నారు

ఆస్తి పన్ను చెల్లింపు లో పట్టణ ప్రజలు సహకరించాలి.

-మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు.-ఆస్తి పన్ను వసూళ్లు పై స్పెషల్ డ్రైవ్.

పలాస,మార్చి 18,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపులో అధికారులకు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయ భవనం ఆవరణలో మంగళవారం 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తిపన్ను వసూళ్లు విషయమై మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది, అన్ని సచివాలయాల సెక్రటరీలు,ఆర్పీ లతో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి వారితో మున్సిపల్ కమీషనర్ రామారావు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో టీం సభ్యులు అందరూ ఆస్తి పన్ను వసూళ్లు ను శత శాతం పూర్తి చేయాలని,సదరు ఆస్థి పన్ను వసూలు చేయుట లో సిబ్బంది ఎవరైనా అలసత్వం వహించినా,భాద్యతా రాహిత్యంగా వ్యవహరించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకో బడుతుందని హెచ్చరించారు.ఈ ఆస్థి పన్ను చెల్లింపులో పట్టణ ప్రజలు సహకరించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమీషనర్ రామారావు కోరారు.ఆస్థి పన్ను చెల్లింపు లో ప్రజలు ఎవరైనా సహకరించక పోయినట్లైతే అలాంటి మొండి బకాయిదారుల ఇంటి కుళాయి కనెక్షన్స్,విద్యుత్ కనెక్షన్ల తొలగింపు మరియు డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ తీసుకోకపోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ 1965 ప్రకారం జప్తు చేయడం కూడా జరుగుతుందని తెలియజేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ రావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్, సచివాలయాల నోడల్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్బిఐ పెన్షనర్ల అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవ సమావేశం

-పాల్గొన్న నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

శ్రీకాకుళం, మార్చి 18, మేజర్ న్యూస్:

ఎస్బిఐ లో పనిచేస్తూ నిరంతర సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు పెన్షనర్లు అసోసియేషన్ గా ఏర్పాటుచేసి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎస్బిఐ పెన్షనర్ల అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తిలో నిరంతరము ఉంటూ పదవీ బాధ్యతలు అనంతరం ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా సేవా కార్యక్రమాలు, పెన్షనర్లు సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యను పరిష్కరించే దిశగా అసోసియేషన్ పనిచేస్తుందని ఇది అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ హేమంత్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సౌరవ్ గోస్, జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు స్వాతి శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి, పెన్షనర్లు, పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి ట్రాక్టర్ పై ఉన్న గడ్డి దగ్ధం

పాయకరావుపేట మార్చి 18 మేజర్ న్యూస్.

మండలంలోని అరట్లకోట గ్రామంలో విద్యుత్ వైర్లు ఒక దానికి ఒకటి తగిలి వచ్చిన మంటలకు ట్రాక్టర్ పై ఉన్న గడ్డి దగ్ధం అయ్యింది. గ్రామానికి చెందిన చిట్టిపాళ్ళ రమణ తన పొలంలో ఉన్న వరిగడ్డిని ట్రాక్టర్ పై తీసుకొని ఇంటికి తెస్తుండగా పంచాయితీ కార్యాలయ సమీపంలో ట్రాక్టర్ పై ఉన్న గడ్డికి విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మంటలు ఎగసి గడ్డి కి అంటుకున్నాయి. దీంతో డ్రైవర్ ట్రాక్టర్ ఇంజన్ ను వేరు చేశాడు. ట్రక్కులో ఉన్న గడ్డి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులు పరిశీలించి రూ. 18 వేలు నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి

- ఆరిలోవ యూపీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ లలిత

ఆరిలోవ,మార్చి 18, మేజర్ న్యూస్

ప్రతీ ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అపరిమత్తతతో వ్యవహరిస్తూ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలని ఆరిలోవ బాలాజీనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, తోటగురువు యూపీహెచ్సి ఇంచార్జ్ డాక్టర్ కిరణ్ లలిత అన్నారు. ఈ నెల 24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆరిలోవ ఎఫ్ అర్ యూ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ నుంచి దుర్గాబజార్ వరకు ఎఫ్ అర్ యూ టీబీ యూనిట్ సిబ్బంది,బాలాజీ నగర్, తోటగురువు యూపీహెచ్సి ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్ క్షయ వ్యాధి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వారాల పైబడి దగ్గు, జ్వరం ఉంటే అది టీబీ కావొచ్చు, అపరిమత్తం గా ఉంటూ వైద్య పరీక్ష చేయుంచుకోండి అంటూ, టీబీ పరీక్షలు ఉచితమే, మీ అపరిమత్తతో టీబీ ఓడుతుంది, దేశం గెలుస్తుంది అంటూ నినాదాలు చేసారు.అనంతరం డాక్టర్ కిరణ్ లలిత మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్త క్షయ వ్యాధి నిర్మూలనకు మార్గమన్నారు. ఎవరైనా రెండు వారాలు దాటి దగ్గు, జ్వరం తో బాధపడుతున్నాట్లయితే వెంటనే ఆరోగ్య కేంద్రానికి గానీ, టీబీ యూనిట్ కి గానీ వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు ఉచితంగానే చేస్తారన్నారు. ప్రతీ ఒకరూ వారు ఆరోగ్యంగా ఉంటూ కుటుంబ్బన్ని, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచాలని అప్పుడే దేశం ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ, సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ వేములయ్య, టీబీ హెల్త్ విజిటర్ లక్ష్మి పాల్గొన్నారు.

ఎంక్వైరీ పేరుతో పెన్షన్ దారుల నోట్లో మట్టి కుక్కుతున్న ప్రభుత్వం

-భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు

పద్మనాభం, మార్చి 18, మేజర్ న్యూస్:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూసి కూటమి ప్రభుత్వం నాయకులు భయపడుతున్నారని భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పద్మనాభం విచ్చేసిన సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి తప్పులు ఎత్తి చూపిస్తారనే భయంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా కూటమి నాయకులు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలు ఊసే ఎత్తడం లేదని ఆయన తెలిపారు. బోగస్ పెన్షన్లు అంటూ ఎంక్వయిరీ పేరుతో పెన్షన్ దారులను తగ్గించి వారి నోట్లో మట్టి కుక్కేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. ఇంటి యజమాని అయిన భర్త చనిపోతే తనకు వస్తున్న పెన్షన్ భార్యకు మంజూరు చేయకుండా ప్రభుత్వం వితంతు మహిళలను కన్నీళ్లు పర్యంతం చేస్తుందని చెప్పారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు గత మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో వేతన జీవులు ఆకలితో అలమటిస్తున్నారని మజ్జి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో సముద్ర తీర ప్రాంతమైన ఋషికొండకు విదేశీ పర్యాటకులు రాకుండా కూటమి ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆయన తెలిపారు. విశాఖపట్నం ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పేరుతో జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి బాటలు వేస్తే, రాజధాని పేరుతో అమరావతిని అభివృద్ధి చేసేందుకు నిధులన్నీ తరలిస్తూ, ఉత్తరాంధ్ర అభివృద్ధిని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేసే ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే ఉందని భీమిలి వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మధ్య శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు, పద్మనాభం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, మండల స్థాయి పార్టీ నాయకులు జీ వి వి మురళి రాజు, సిరుగుడి ఆది బాబు, సుంకర బంగారపుడు, ఈర్లే ఈశ్వరరావు, గంధవరం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పల్లి గోవింద్, అనంతవరం పంచాయతీ వైస్ సర్పంచ్ కిలపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యుల క్రీడా పోటీలను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

-బ్యాట్ పట్టి క్రికెట్ పోటీలను ప్రారంభించిన స్పీకర్- వాలీబాల్ స్కీముకు కెప్టెన్గా వ్యవహరించి కప్పు గెలిచిన అయ్యన్నపాత్రుడు టీం.

నర్సీపట్నం మార్చి 18 మేజర్ న్యూస్:

శాసనసభ్యులకు నిర్వహించే ఆటలు కొత్త సంప్రదాయం కాదు, పాత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు.శాసనసభ్యులకు ప్రత్యేకంగా నిర్వహించిన ఆటల పోటీలను క్రికెట్ బ్యాట్‌తో తొలి షాట్ ఆడుతూ ప్రారంభించిన గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ.."ఎన్టీఆర్ గారి హయాంలో వీటిని నిర్వహించేవారు. అప్పట్లో కల్చరల్ ప్రోగ్రాంలు, ఆటల పోటీలు జరిగేవి. రవీంద్రభారతిలో నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాంలో నేను కూడా ఎమ్మెల్యేనే కదా, నాకు అవకాశం ఇవ్వండి అని ఎన్టీఆర్ గారిని అడిగాను. పోటీలో పాల్గొంటానని చెప్పి 'దానవీరశూర కర్ణ' ఏకపాత్రాభినయాన్ని ప్రదర్శించి అవార్డు దక్కించుకున్నారు" అని గుర్తు చేసుకున్నారు.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నారని, వారికీ ఆటవిడుపుగా ఉండేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని స్పీకర్ తెలిపారు."మూడురోజుల పాటు ఈ పోటీలు జరుగనున్నాయి. అందరూ ఉత్సాహంగా పాల్గొనాలి. రాష్ట్రంలో చాలా మంది యువ క్రీడాకారులు ఉన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ, ఆటలకు పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం" అని అన్నారు.లఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు టాస్ వేస్తూ క్రికెట్ పోటీని ప్రారంభించారు. 20వ తేదీన నిర్వహించే కల్చరల్ ప్రోగ్రాంలో అన్ని రంగాలకు చెందిన శాసనసభ్యులు పాల్గొనాలని స్పీకర్ గారు పిలుపునిచ్చారు. .....శాసనసభ్యులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి నేతృత్వంలో విజయకేతనంశాసనసభ్యులకు నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీల్లో భాగంగా, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు వాలీబాల్ పోటీలో పాల్గొన్నారు. ఈ మ్యాచ్‌లో స్పీకర్ గారు కెప్టెన్‌గా ఉన్న "స్పీకర్ టీం" 25 పాయింట్లు సాధించి విజయం సాధించింది, గౌరవ హోం మినిస్టర్ గారి టీం 20 పాయింట్లతో నిలిచింది.స్పీకర్ అయ్యన్నపాత్రుడు యువకుల తరహాలో మైదానంలో చురుకుగా కదలాడి, ప్రత్యర్థి జట్టుపై ఆధిక్యత చూపించారు. వాలీబాల్ ప్లేయర్‌గా గతంలో మంచి అనుభవం కలిగిన స్పీకర్ , అదే నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ తన జట్టుకు గెలుపును అందించారు.ఈ క్రీడా పోటీలు శాసనసభ సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పడానికి, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలు ఉత్సాహంగా సాగిన ఈ సందర్భంగా, గెలుపొందిన స్పీకర్ టీం సభ్యులకు అభినందనలు వెల్లువెత్తాయి

తాపీ పని కి వెళ్లి వస్తూ బైక్ పై నుండి పడి తాపీ మేస్త్రి మృతి

నర్సీపట్నం మార్చి 18 మేజర్ న్యూస్

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన మోసాడ సతీష్ వయసు 32 సంవత్సరాలు అదే గ్రామానికి చెందిన మోపాడు గోవిందుతో కలిసి మోపాడు గోవిందు యొక్క స్కూటీ మీద నర్సీపట్నం వెళ్లి తాపీ పని ఒప్పుకొని తిరిగి వస్తుండగా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రామలక్ష్మీపురం గ్రామం దగ్గర స్కూటీ %ూ్రా 31జుఽ% 5211 నడుపుతున్న, సతీష్ స్కూటీ స్పీడ్ గా నడపడం వల్ల అదుపుతప్పి రోడ్డుమీద పడిపోయి తలకి బలమైన కావడం గాయం అవడం వల్ల సతీష్ అపస్మారస్థితిలోకి వెళ్లడం జరిగింది అని నర్సీపట్నం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాజారావు తెలిపారు. వెనక ఉన్న మోపాడు గోవిందు కు చిన్నచిన్న గాయాలు తగిలాయని. డ్రైవింగ్ చేస్తున్న సతీష్ తలకు బలమైన గాయం తగలడంతో అపస్మారక స్థితికి వెళ్లడంతో గోవిందు మరియు చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్ లో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్ కి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం సతీష్ చనిపోవడం జరిగింది అని పోలీసులు తెలిపారు.ఈ విషయంపై మోసాడు సతీష్ భార్య గౌతమి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై రాజారావు తెలిపారు..

నూకలమ్మ తల్లి గుడి నిధుల దుర్వినియోగంపై మాజీ ఎమ్మెల్యే గణేష్ పై కౌన్సిలర్ ధనమిరెడ్డి సంచలన కామెంట్స్

-సీఎంఆర్ అధినేత ఇచ్చిన 10 లక్షల రూపాయలు ఏమయ్యాయో లెక్కలు చెప్పాలి.

నర్సీపట్నం మార్చి 18 మేజర్ న్యూస్:

నర్సీపట్నం నూకాలమ్మ తల్లి దేవాలయం నిర్మాణంలో వైసిపి టిడిపి పార్టీ నాయకులు పలు ఆసక్తికరమైన సంచలన కామెంట్స్ చేసుకుంటున్నారు. 2018లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నూకలమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయించినా, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు ఆరోపించారు. సి ఎం ఆర్ షాపింగ్ మాల్ వారు అందించిన రూ.10 లక్షలను దేవాదాయ శాఖకు అప్పగించకుండా, మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, మాజీ గుడి చైర్మన్ అవినీతికి పాల్పడ్డారని మధు విమర్శించారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ నుండి డబ్బులు తీసుకున్న విషయం వాస్తవమేనని మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ అంగీకరించినా, ఆ మొత్తాన్ని మాజీ చైర్మన్ ధనమిరెడ్డి నాగకు మాత్రమే అందించామని, తాను సంబంధం లేకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మధు ఆరోపించారు.. సి ఎస్ ఆర్ గ్రాంటు ద్వారా స్మశానాల అభివృద్ధి పనులు జరుగుతున్నా, ఈ అంశంపై పూర్తి అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే అనవసర విమర్శలు చేస్తున్నారని ధనమిరెడ్డి మధు విమర్శించారు.

నేడు గొలుగొండ మండలం సర్వసభ్య సమావేశం

-గొలుగొండ మండల అభివృద్ధి అధికారిమేరీ రోజ్

గొలుగొండ. మార్చి 18మేజర్ న్యూస్

నేడు గొలుగొండ మండలంలో సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధ్యక్షురాలు గజ్జలపు మణి కుమారి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి మేరీ రోజ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం. ఈ సమావేశానికి మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె తెలిపారు అలాగే మండల స్థాయి అధికారులందరూ తమ నివేదికలతో హాజరుకావాలని ఆమె తెలియజేశారు

రేషన్ కార్డ్ సభ్యులందరికీ ఈకేవైసీ తప్పనిసరి

-గొలుగొండతాసిల్దార్ పి శ్రీనివాసరావు

గొలుగొండ మార్చి 18మేజర్ న్యూస్

గొలుగొండ మండల రెవెన్యూ అధికారి వారి రేషన్ కార్డులో ఉన్న ఐదు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ తప్ప %ఎజ%నిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గొలుగొండ తాసిల్దార్ పి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. గ్రామాల్లో హాయ్ ఆ రేషన్ షాప్ లో డీలర్ల వద్ద ఈకేవైసీ చేయించుకోవాల్సిన సభ్యుల జాబితాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆయా రేషన్ షాపుల డీలర్ వద్దకెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కేవైసీ పూర్తికాని సభ్యులకు రేషన్ షాప్ ద్వారా అందే సరుకులను పొందే అవకాశం ఉండదని, కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి వైనులు, సివిల్ సప్లై డిటి చందన రేఖ పాల్గొన్నారు

తారు రోడ్లు దుస్థితిపై ఆర్ అండ్ బి అధికారులు సర్వే

-ఆర్ అండ్ బి జేఈ ప్రసాద్ రోడ్డు దుస్థితిపై సర్వే

గొలుగొండ మార్చి 18మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గల రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తారు రోడ్ల దుస్థితిపై ఆర్ అండ్ బి అధికారులు సర్వే చేపట్టారు ఈ మేరకు మంగళవారం నాడు గొలుగొండ మండలంలో కృష్ణ దేవి పేట వద్ద సర్వే నిర్వహించారు ఈఊూ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ప్రసాదు పత్రికా విలేకరుల సమావేశంలో నర్సీపట్నం నుండి దేవీపట్నం వరకు నర్సీపట్నం నుండి తుని వరకు నర్సీపట్నం నుండి తాళ్లపాలెం వరకు రోడ్డు పరిస్థితులను సర్వే నిర్వహించమనిబ ప్రభుత్వానికి ని వేదిక తయారుచేసి పంపుతామని తెలియపరిచారు

పైడిమాంబ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

పరవాడ, మార్చి 18, మేజర్ న్యూస్

గ్రామ దేవత పైడిమాంబ అమ్మవారి ఆలయ పునర్న నిర్మాణానికి నిధులు సేకరిస్తున్నామని సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అన్నారు .మంగళవారం పైడిమాంబ ఆలయం వద్ద పరవాడ గ్రామ వాస్తవ్యులు పైల సత్యనారాయణ (షిప్ యార్డ్) కుమారుడు పైలా ప్రసాద్ పైడిమాంబ ఆలయం పునఃనిర్మాణం కొరకు స్థల సేకరణ నిమిత్తం విరాళంగా 2 లక్షల రూపాయలు చెక్ ను మొదటి విరాళంగా పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు కి అందచేశారు. ఆలయ పునర్నిర్మానానికి పైల సత్యనారాయణ కుమారుడు పైలా ప్రసాద్ మొదటి విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని పరవాడ గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు చుక్క రాము నాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టి.డి.పి అధికార ప్రతినిధి పైల రామ చంద్రరావు, పైల అప్పలనాయుడు, చీపురుపల్లి సన్యాసిరావు, పైల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర.

కే కోటపాడు మార్చి 18 (మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా, కె కోటపాడు మండలం సింగం దొరపాలెం, దాలివలస. కింతాడ, ఆర్లి, కే.సంతపాలెం గొ%శీ%పవానిపాలెం. గ్రామాల్లో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర సాగించామని, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు మాట్లాడుతూ మెరక ప్రాంతాల్లో ఉన్న జీడి కేజీకి 200 రూపాయలు చొప్పున ఆర్ఎస్కే ల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, చెరుకు రైతులకు బకాయిలు 35 కోట్లు వెంటనే చెల్లించాలని, రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, జీడిపంట విస్తరణ అభివృద్ధికి గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలని, జీడి పరిశోధన కేంద్రాలు ప్రాంతాలవారీగా ఏర్పాటు చేయాలని, నాణ్యమైన మొక్కలు రైతులకు సరఫరా చేయాలి, ఉపాధి పథకం ద్వారా ఎకరం జీడి తోట అభివృద్ధికి ?90,000 రైతులకు ఇవ్వాలి, జీడి పంటకు స్కేల ఫైనాన్స్ క్రింద బ్యాంకుల పంట రుణాలు అందించాలి. జీడి సాగు ప్రాంతంలో జీడి పండ్ల ప్రొసేసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి . జీడిపప్పులు ఆరబెట్టుకునేందుకు రైతులకు ఉచితంగా తార్పన్లు అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వనము సూర్యనారాయణ , యర్రదేవుడు సిఐటియు మండల కార్యదర్శి, ఈర్లెనాయుడు బాబు, జీడి పిక్కలు పండించిన రైతులు నిముడితల్లి దేవుడు బాబు, అప్పారావు, కే. రాము. కే. సీతారాం. బి.మల్లేశ్వరి. సీత , తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ లు.

నరసన్నపేట మార్చి 18 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు, మడపాం, కొత్తపేట కామేశ్వరి పేట ప్రాథమిక పాఠశాలలను మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి మెరుగైన బోధన అందించాలని, వేడుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి రుచికరమైన భోజనాన్ని అందించేందుకు, వంటగది పాఠశాల పరిసర ప్రాంతాలు, పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించిన మండల విద్యాశాఖ అధికారులు.

ఘనంగా శ్రీ పారి పల్లమ్మ అమ్మవారి పండుగ

మునగపాక మార్చి 18 మేజర్ న్యూస్

మండలంలోని వాడ్రా పల్లి గ్రామంలో శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు అభిషేకములు, ప్రత్యేకంగా నిర్వహించారు, శ్రీ పారెపల్లి అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సాంగరావు, అనకాపల్లి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు మల్ల రాజేష్ ఆధ్వర్యంలో అమ్మవారి గుడి ఆవరణలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పథకం శెట్టి రామ జోగినాయుడు, చైర్మన్ మల్ల సంజీవరావు, మల్ల శంకర్, మల్ల కనుమ నాయుడు, సూరిశెట్టి రాము, సూరిశెట్టి శివాజీ, తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలు ప్రజా చైతన్య యూత్రలు

-సిపిఎం జిల్లా కార్యదర్శి జి కొటేశ్వేరరావు.

గొలుగొండ మార్చి 18 మేజర్ న్యూస్

ఈ రోజు గొలుగొండ మండలం, లో వడ్డపాడు లో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ గొలుగుండ మండలంలో అత్యదికంగా గిరిజన రైతులు సాగుచేస్తున్నా భూమి లకు సాగు సమోదు కాదు. సాగులో గిరిజన రైతులు ఉన్నా రికార్డులలో అక్రమదారుల పేరులున్నవి. అలాగే %=ఉఖీ=% పట్టాలు ఇవ్వలేదు. అలాగే జీడిమామిడి పంట అగ్గి తెగులు పట్టి పోయింది,పండిన పంటకు గిట్టుబాటు ధరలేదు. ఉపాది హమీని పదకంకు సరిపడ్డా నిదులు కేటాయింపులు చేయడం లేదు. రానున్న కాలంలో విధ్యూత్ చార్జీల బారం పెరుగుతుంది. కావున ఈ ప్రజాచైతన్య యూత్ర లను జయప్రదం చేయాలని కొరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సబ్యులు అడిగర్ల రాజు,మండల కార్యదర్శి ఎం రాజు,శివ,పండు,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ అధికారులతో సమీక్ష..

- కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అదనపు సాయం.-

త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలి.- సమన్వయకర్త బగ్గు అర్చన.

నరసన్నపేట మార్చి 18 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణ పరిధిలో నిరుపేదలకు గత ప్రభుత్వం 1035 కాలనీ ఇల్లు కేటాయించింది. వాటి నిర్మాణాలపై పార్టీ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన. ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్లో కేటాయించిన కాలనీ ఇళ్లలో సుమారు 447 ఇళ్లు పూర్తి కాగా, 459 ఇల్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, 159 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు పూర్తిగా ప్రారంభించలేదని హౌసింగ్ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసన్నపేట ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన 1,80,000కు ఇంటి నిర్మాణం కష్టతరమవుతున్న విషయాన్ని గ్రహించిన కూటమి ప్రభుత్వం అదనంగా 50 వేల రూపాయలను అందజేస్తుందని లబ్ధిదారులుత్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. పేదలఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే సహాయం ప్రతి లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని సమన్వయకర్త బగ్గు అర్చన సూచించారు. ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు పాల్గొన్నారు.

మేడివాడ హైస్కూల్ కు ఎన్టిపిసి సంస్థ దివ్యాంగ విద్యార్థులకు బోధన సామాగ్రి వితరణ.

రావికమతం మార్చి 18 మేజర్ న్యూస్:

పరవాడ ఎన్టిపిసి సంస్థ దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే బోధన సామాగ్రిని మేడివాడ హైస్కూల్ కు వితరణగా అందజేశారు. వీటిని పాఠశాలలో మంగళవారం ప్రదర్శించారు . కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ పథకం లో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే స్పీచ్ ట్రైనర్ , ఫిజియోథెరపీ స్టిములేటర్ , ఆటిజం విద్యార్థులకు స్టెప్ ఇన్ మెటీరియల్, ఫిజియోథెరపీ బాల్, స్పీచ్ తెరపి మిర్రర్ , ప్రత్యేక శిక్షణను అందించేందుకు రౌండ్ టేబుల్, ఐదు కుర్చీలును పంపించారు. వీటి విలువ సుమారు 82 వేల రూపాయలు ఉంటుందని మేడివాడ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు బొడ్డు మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఈ సామాగ్రి ఉపయోగించి దివ్యాంగ విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ అందించవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ ఎస్కార్ట్ అలవెన్స్ ,హెూం బేస్డ్ అలవెన్స్ బాలికలకు స్టైఫండ్ అలవెన్స్ ల కింద రావికమతం మండలానికి చెందిన 128 మంది కి మూడు లక్షల 56 వేల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని మహాలక్ష్మి నాయుడు చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిహెచ్ తలుపులు, ప్రధానోపాధ్యాయులు రామారావు ఉపాధ్యాయ సిబ్బంది నాగేశ్వరరావు ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు ,జగన్నాథ నాయుడు, సరోజిని తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యానికి ఆట విడుపు అవసరం

-డీఎస్పీ నాగేశ్వరరావు- బాలభాను బ్రాహ్మణ సంఘం క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాఖపట్నం మార్చి 29 మేజర్ న్యూస్:

వృత్తి జీవితంలో క్రీడలు అవసరమని ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ఏ ఆర్ డి ఎస్ పి నాగేశ్వరరావు అన్నారు విశాఖపట్నం పోలీస్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో మంగళవారం బాలభాను బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు మొత్తం 20 జట్లు ఈ పోటీల్లో తలపడుతుండగా మొదటి రోజు శ్యామ గాయత్రి సూర్య గాయత్రి జట్లు విజయం సాధించాయి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాలభాను బ్రాహ్మణ అత్యక పురోహిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పంతుల వెంకటరమణ శర్మ అధ్యక్షుడు జోషుల కామేశ్వర శర్మ కార్యదర్శి మావుదూరు కిషోర్ శర్మ క్రీడల ఇంచార్జ్ దార్లపూడి దినమణి శర్మ తదితరులు పాల్గొన్నారు

వాటర్ షెడ్ పథకంలో అవినీతి వాడుక లోకి రాకముందే విరిగిపోతున్న బెంచ్ లు.

కొయ్యూరు మార్చ్ 18మేజర్ న్యూస్ :

ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసినప్పటికీ, సంబంధిత అధికారుల అవినీతి కారణంగా ప్రభుత్వ నిధులు బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి.మండలంలో వాటర్షెడ్ పథకం ద్వారా చేపట్టిన పనులలో అవినీతి చోటుచేసుకుందని పంచాయతీ సర్పంచులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మండలానికి వాటర్షెడ్ పథకం ద్వారా మంజూరైన సిమెంట్ బెంచ్ బల్లలు నాణ్యత లోపంతో నిర్మించారు. అవి బిగించకుండానే పగిలిపోయి, విరిగిపోతున్నాయి .బిగించిన కొన్ని బల్లలు కూర్చోవడానికి ఉపయోగపడటం లేదు . కొయ్యూరు, మంప ,మర్రివాడ, రేవళ్లు, రావణపల్లి పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి 15 సిమెంటు బెంచ్ బల్లలు మంజూరయ్యాయి. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై నాణ్యతలోపంతో బెంచులను నిర్మించారు. ఈ అవినీతిపై సంబంధిత ఎంపీడీవో ఎస్. కె.వి ప్రసాద్ కు సర్పంచులు, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని ఎంపీడీవో ప్రసాద్ హామీ ఇచ్చారు.

పలాస జనసేన ఇన్చార్జి పీఠంపై కళింగులు కన్ను..

-సంస్థా గత పదవులు పై పావులు కదుపుతున్న కళింగ పెద్దలు..-మారనున్న పలాస నియోజకవర్గ రాజకీయాలు.

పలాస,మార్చి 18,మేజర్ న్యూస్.

ఒకప్పుడు జనసేన పార్టీకి ఆకర్షితులైన యువత ఎక్కువ భాగం పలాస నియోజకవర్గం వారే.ఒక దశలో పలాస నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థి పోటీ చేయడం ఖాయం అన్న ప్రచారం గట్టిగా జరిగింది.అయితే 2024 ఎన్నికల్లో చివరి నిమిషంలో పలాస టికెట్టు టిడిపి అభ్యర్థి గౌతు శిరీష కి ఇవ్వడం జరిగింది.దాంతో కాస్త జనసేన పార్టీ శ్రేణులు డీలా పడినప్పటికీ..తర్వాత రోజుల్లో కూటమి భాగస్వామ్యం కావడంతో తమకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని స్థానిక జనసేన శ్రేణులు రాజీ పడ్డాయి.జిల్లా రాజకీయాలలో ప్రధాన సామాజిక వర్గాల్లో కీలకమైన కళింగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంతో ఆ సామాజిక వర్గం భవిష్యత్తులో మళ్లీ పూర్వ వైభవం పొందేందుకు ఇప్పటి నుంచే తమ సామాజిక వర్గం రాజకీయంగా పుంజుకొనేందుకు ఒక రాజకీయ ఎజెండాతో చాప కింద నీరులా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది.కళింగ సామాజిక వర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఆముదాలవలస,టెక్కలి,పలాస నియోజవర్గాలు ఉన్నప్పటికీ రాజకీయంగా చైతన్యం కలిగిన పలాస నియోజకవర్గంలో మళ్లీ పట్టు సాధించేందుకు కొందరు కళింగ పెద్దలు జనసేన పార్టీ తరపున ఇక్కడ నియోజకవర్గ సమన్వయకర్త పీఠం పొందేందుకు జనసేన పార్టీ అధిష్టానంతో మంతనాలు సాగిస్తున్నట్లు బోగట్టా.ఇప్పటికే జనసేన పార్టీలో శ్రీకాకుళం కేంద్రానికి చెందిన డాక్టర్ దానేటి శ్రీధర్ కీలకంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఆయన పూర్వీకుల స్వగ్రామం పలాస రూరల్ మండలం గోపాలపురం కావడంతో ఇక్కడ నియోజకవర్గ ప్రజానీకంతో మంచి సంబంధాలు,బంధుత్వాలు కలిగి ఉన్నారు.గడిచిన ఎన్నికల్లో డాక్టర్ దానేటి శ్రీధర్ శ్రీకాకుళం పార్లమెంటు స్థానం ఆశించారు.అది కాకపోతే పలాస అసెంబ్లీ స్థానం నుంచి టికెట్ కూడా ఆశించారు.అయితే కూటమి రాజకీయ పార్టీల ఒప్పందంలో భాగంగా ఆయనకు టికెట్టు లభించలేదు.అయినప్పటికీ ఏమాత్రం వెనుకంజ వేయకుండా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ..ప్రజలతో మమేకమవుతున్నారు.ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురంలో జరిగినప్పుడు త్వరలో సంస్థా గత పదవులు,కమిటీల నియామకం ప్రక్రియ కొనసాగించేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో..పలాస నియోజకవర్గం నుంచి సమన్వయకర్తగా డాక్టర్ దానేటి శ్రీధర్ పదవి ఆశిస్తున్నారు.అలాగే మత్స్యకార సామాజిక వర్గం నుంచి కూడా కొందరు జనసేన పార్టీ తరపున పలాస ఇంచార్జ్ పదవిని ఆశిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలలు కావస్తున్నా గాని పలాస నియోజకవర్గం లో జనసేన పార్టీకి కీలక పదవులు ఏమి అనుకున్నంతగా దక్కలేదు.దాంతో ఓటు బ్యాంక్ పరంగా కీలకంగా ఉన్న కలింగులు తమ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందంటూ.. అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు జిల్లా స్థాయిలో కూడా కీలక పదవి జనసేన పార్టీ నేతలు ఆశిస్తున్న గాని వారి దగ్గర ప్రాధాన్యత కూటమి లో దక్కకపోవడంతో పలువురు జనసేన నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఇందుకు కారణాలు అన్వేషిస్తే..ఇక్కడ జనసేన పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాకపోవడం వల్ల బలమైన సామాజిక వర్గానికి న్యాయం జరగడం లేదని కొందరి వాదన.ఒకప్పుడు కళింగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ కణితి విశ్వనాథం,హనుమంతు అప్పయ్య దొర,దువ్వాడ నాగావళి,డాక్టర్ కొర్ల రేవతిపతి,మజ్జి తులసీదాస్,మజ్జి నారాయణరావు వంటి నేతలు రాజ్యాధికారంలో కీలక భాగస్వామ్యం వహించినవారే.తర్వాత రోజుల్లో మత్స్యకార సామాజిపర్గానికి పలాస నియోజకవర్గం టికెట్టు కొన్ని రాజకీయ పార్టీలు ఇచ్చాయి.టిడిపి మాత్రం ఏనాడు మత్స్యకార సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వలేదు.దాంతో మెజార్టీ మత్స్యకారులు టిడిపికి వ్యతిరేకంగానే ఉన్నారు.రాబోవు రోజుల్లో వైఎస్సార్ సీపీ మినహా మిగతా రాజకీయ పార్టీల్లో మత్స్యకారులకు రాజకీయ ప్రాధాన్యత దక్కాలంటే..తమ సామాజిక వర్గానికి చెందిన కొందరిని టిడిపి కంటే జనసేన పార్టీలో టికెట్టు ఆశించే విధంగా ప్రయత్నాలు చేసుకుంటే బాగుంటుందని ఆ సామాజిక వర్గంలో పెద్దలు భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా ఒక ఏడాది పూర్తి కాలేదని..మరి కొంతకాలం నిరీక్షించిన తర్వాత ఆచితూచి అడుగులు వేసేందుకు..ఓ పక్క కళింగ సామాజిక వర్గం పెద్దలు..మరొక పక్క మరికొందరు మత్స్యకార పెద్దలు భవిష్యత్తు రాజకీయాల కోసం తమ రాజకీయ వ్యూహాలను పదును పెడుతున్నారు. మరికొందరు జెమిలి ఎన్నికలు వస్తాయంటూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.మరి వారి ఆశలు ఫలిస్తాయో..లేదో చూడాలి మరి.ఏదేమైనప్పటికీ పలాసలో మాత్రం ఇప్పటినుంచే రాజకీయ వేడి పుంజుకుంటుందని రాజకీయ పండితులు చెబుతున్నారు.

ఏటీఎం చెంత మురికి నీటి చింత..

- కాలువలు మూసివేయడంతో పేరుకుపోయిన చెత్త.- రహదారి పైకి ప్రవహిస్తున్న జలధార.

నరసన్నపేట మార్చి 17 మేజర్ న్యూస్ :

నరసన్నపేట ప్రధాన రహదారిలోని బజార్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్, ఏటీఎం వద్ద మురికి కాలువనుండి మురికి నీరు రోడ్డు పైకి ప్రవహిస్తుంది. దీంతో బ్యాంక్ ఎటిఎం అవసరాల కోసం వచ్చేవారికి ఇబ్బంది కలుగుతుంది. ఆ ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ప్రధాన మురుగు నీటి కాలువలను మూసి వేయడంతో కాలువలో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ సిబ్బంది తొలగించలేక మురుగు నీటి ప్రవాహం ఆగిపోయి కాలువ నుండి జల ధార మొదలయింది. కాలువలను మూసివేయడంతో ఈ పరిస్థితి దాపురించిందని, కాలువల్లో చెత్త పేరుకు పోతుందని స్థానికులు, బ్యాంకు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హాస్టల్ భవనానికి రూ.4.50 కోట్లు మంజూరు

భీమునిపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్ :

భీమిలి కుమ్మరిపాలెంలోని ఆంధ్రప్రదేశ్ ఎస్.సి. బాలుర హాస్టల్ కొత్త భవన నిర్మాణానికి రూ.4.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతమున్న భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొత్త భవనం కోసం ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం ఈ హాస్టల్ లో 100 మంది విద్యార్థులు ఉంటున్నారు. నిధులు కేటాయింపు విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి లేఖ ద్వారా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు తెలియజేశారు. హాస్టల్ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆ లేఖలో కోరారు. అయిదేళ్ల వైసీపీ హయంలో అభివృద్ధి జాడ లేకుండా పోయిన నియోజకవర్గానికి వస్తున్న నిధుల పట్ల స్థానికులు, కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు చెప్పారు.

కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే రమణమూర్తి..

నరసన్నపేట మార్చి 17 మేజర్ న్యూస్ :

16 వ అసెంబ్లీబడ్జెట్ సమావేశలు అనంతరం శాసనసభపతి అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన విజయవాడ స్టేడియంలో శాసనసభ్యులకు మంగళవారం నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలలో పాల్గొన్న శాసనసభ్యులు. ఈ సందర్భంగా తోటి క్రీడాకార శాసన సభ్యులతో కబడ్డీ పోటీలో పాల్గొన్న నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.

ఎండోమెట్రియోసిస్ గురించిన అవగాహన

విశాఖపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్

ఎండోమెట్రియోసిస్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మహిళలను ప్రభావితం చేస్తోందని, అందులో భారతదేశంలో 43 మిలియన్ల మంది మహిళలు దీనితో బాధపడుతున్నారని. ఈ పరిస్థితి తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడుతోంది. ఇది గర్భాశయ లైనింగ్‌తో సమానమైన కణజాలం గర్భాశయం వెలుపల పెరిగినప్పుడు ఇది ఏర్పడుతుందని, దీని వల్ల తీవ్రమైన నొప్పి, వాపు మచ్చలు ఏర్పడతాయని దీని ప్రభావం కేవలం శారీరక ఆరోగ్యానికి మాత్రమే పరిమితం కాకుండా, భావోద్వేగ, మానసిక శ్రేయస్సుపై కూడా ప్రభావం చూపుతుందని, దీని వల్ల చాలా మంది మహిళలు ఒంటరిగా, నిరాశకు గురవుతారని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్ కావ్యా రెడ్డి కుంకాల తెలిపారు ఎండోమెట్రియోసిస్ లక్షణాలు వ్యక్తులవారీగా మారుతూ ఉంటాయని, కానీ కొన్ని సాధారణ లక్షణాల్లో దీర్ఘకాలిక కటి నొప్పి, తీవ్రమైన, బాధాకరమైన పీరియడ్స్, సంభోగ సమయంలో నొప్పి, అధిక ఋతు రక్తస్రావం ఉంటాయని. చాలా మంది మహిళలకు, ఈ లక్షణాలు రోజువారీ జీవితాన్ని, మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తాయన్నారు. అదనంగా, అలసట, ఉబ్బరం, జీర్ణ సంబంధ సమస్యలు వంటి ఇతర లక్షణాలను తరచుగా వేరే ఆరోగ్య సమస్యలుగా పొరపాటు పడి, నిర్ధారణలో ఆలస్యానికి దారితీస్తాయని ఫలితంగా అనవసరమైన బాధను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఇప్పటికీ, ఎండోమెట్రియోసిస్ యొక్క ఖచ్చితమైన కారణం అస్పష్టంగా ఉన్నప్పటికీ, జన్యుశాస్త్రం, రోగనిరోధక వ్యవస్థ రుగ్మతలు, హార్మోన్ల అసమతుల్యత వంటి అంశాలు తోడ్పడతాయని నిపుణులు భావిస్తున్నారని. ఈ వ్యాధిపై ఇంకా ఎన్నో అనిశ్చితాలు ఉన్నప్పటికీ, కొనసాగుతున్న పరిశోధనలు దీనిపై లోతైన అవగాహన పెంచడంతో పాటు మెరుగైన నిర్ధారణ, చికిత్సా విధానాలు, నిర్వహణ కోసం కొత్త ఆశలను అందిస్తున్నాయన్నారు. ఎండోమెట్రియోసిస్ చికిత్సా ఎంపికలు క్లినికల్, జీవనశైలి మార్పులను కలిగి ఉంటాయని లక్షణాలను నియంత్రించడానికి నొప్పి నివారణ మందులు, హార్మోన్ల చికిత్సలు, శస్త్రచికిత్స సాధారణంగా ఉపయోగించబడతాయని ఇవి ఎండోమెట్రియల్ కణజాల పెరుగుదలను తగ్గించడంలో సహాయపడతాయన్నారు. అదనంగా, పోషకమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, ఒత్తిడి నిర్వహణ వంటి జీవనశైలి మార్పులు మొత్తం శ్రేయస్సును మెరుగుపరిచే సహాయక చర్యలుగా పని చేస్తాయనిఎండోమెట్రియోసిస్ ఉన్న మహిళలకు సంతానోత్పత్తి ఒక ప్రధాన ఆందోళనగా మారవచ్చని ఎందుకంటే ఈ పరిస్థితి పునరుత్పత్తి అవయవాలకు ఆటంకం కలిగించి గర్భధారణను మరింత

సవాలుగా మారుస్తుందని. అయితే, ఎండోమెట్రియోసిస్ ఉన్న చాలా మంది మహిళలు గర్భం దాల్చగలుగుతారన్నారు. ఐవీఎఫ్ , లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స వంటి వైద్య చికిత్సలు గర్భధారణ అవకాశాలను మెరుగుపరచడంలో సహాయపడతాయని ఎండోమెట్రియోసిస్‌తో జీవించడం సవాళ్లతో కూడుకున్నదని అయినప్పటికీ, మహిళలు ఒంటరిగా పోరాడాల్సిన అవసరం లేదని వైద్య పరిశోధనలో పురోగతి, మెరుగైన చికిత్సలు, పెరుగుతున్న అవగాహన, మద్దతుతో, చాలా మంది మహిళలు ఉపశమనం పొందుతున్నారని, తమ జీవన నాణ్యతను మెరుగుపరుచుకుంటున్నారన్నారు. ప్రారంభ నిర్ధారణ, సరైన సమాచారం, సహానుభూతితో కూడిన సంరక్షణ ఈ ప్రయాణంలో కీలకమైనవని ఎందుకంటే ఏ మహిళ కూడా ఈ సమస్యను మౌనంగా భరించాల్సిన అవసరం లేదనన్నారు.

ఊడికలపాడులో ఈనెల19న కొత్తమ్మతల్లి మొదటి వార్షికోత్సవం

కోటబొమ్మాళి, మార్చి 17, మేజర్ న్యూస్:

మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికల పాడు గ్రామంలో ఈనెల 19వ తేదీన శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించటం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, గ్రామ సర్పంచ్ నేతింటి చిన్నమ్మడుఅప్పల స్వామిలు సోమవారం తెలిపారు. వందలాదిమంది భక్తులు, గ్రామస్థులచే వేదపురోహితులు సుసరాపు క్రిష్ణబాబు ఆధ్వర్యంలో మేళతాళాలు, కోయి డాన్సులతో అమ్మవారిని ఊరేగింపుగా తీరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించటం జరుగుతుందని, అనంతరం మహిళ భక్తులు ప్రతి ఇంటినుంచి ముర్రాటలు తీసుకువచ్చి అమ్మవారికి నీలాభిషేకం చేశారని, మధ్యాహ్నం 12 గంటలనుంచి సుమారు 4వేలు మందికి అన్నదాన కార్యక్రమం గ్రామస్థుల సహకారంతో జరుగుతుందని, అలాగే సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజలు జరపబడతాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాధం స్వీకరించాలని వారు కోరారు.

10వ తరగతి విద్యార్థి అదృశ్యం

కోటబొమ్మాళి, మార్చి 17, మేజర్ న్యూస్:

మండలం కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో గల జగనన్న కాలనీకి చెందిన 10వ తరగతి విద్యార్థి సంపతిరావు విక్రాంత్ అదృశ్య మయ్యాడని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సంపతిరావు రమేష్, రేవతిలు పిర్యాదు చేశారని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు. వివరాల్లోకి వెళితే విక్రాంత్ సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు వ్రాయల్సి ఉండగా ఆదివారం మధ్యాహ్నం ఇంటివద్ద తల్లిదండ్రులు చదువువిషయంలో మందలించగా బయటకు వెళ్ళిపోయాడు. సాయంత్రంకు ఇంటికి వస్తాడులే అనుకున్న తల్లిదండ్రులు రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇంట్లో గాలించిన అక్కడకు వెళ్ళకపోవడంతో పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

మండలంలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

- 835 మంది పరీక్షకు హాజరు

కోటబొమ్మాళి, మార్చి 17, మేజర్ న్యూస్:

మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సోమవారం తెలుగు పరీక్షలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు పరీక్షలు వ్రాసారు. కోటబొమ్మాళి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 842 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా కోటబొమ్మాళి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏ సెంటర్‌లో 220 మందికి 220 మంది విద్యార్థులు, బి సెంటర్‌లో 112 మందికి 111 మంది, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 292కి 287 మంది, నిమ్మాడ జిల్లా పరిషత్ పాఠశాలలో 154 మందికి 153, తిలారు 64 మందికి 64 మంది విద్యార్థులు హాజరు అయ్యారని మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ తెలిపారు.

ఎచ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే

ఎన్.ఇ.ఆర్ పనితీరుకు ప్రశంసలు

మంత్రి లోకేష్ బాబుతో ఎమ్మెల్యే ఎన్ ఇ ఆర్ ప్రత్యేక భేటీ

నియోజకవర్గానికి చెందిన పలు అంశాల పై చర్చ

ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ పనితీరు పై అభినందనలు తెలియజేసిన మంత్రి లోకేష్ బాబు

రంగస్థలం, మార్చ్ 18, మేజర్ న్యూస్ :

సోమవారం సాయింత్రం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తో ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్.ఇ.ఆర్) ప్రత్యేక సమావేశమై నియోజక వర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటు ఆవశ్యకత ను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. అదే విధంగా నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు, అంబేద్కర్ యూనివర్సిటీ, ఐఐఐటీ వంటి విద్యాసంస్థలకు సంబంధించి, రైతులు సాగు నీటి కోసం పడుతున్న అవస్థలు వంటి పలు విషయాలపై కూలంకుశ చర్చ జరిగిందని, మంత్రి లోకేష్ బాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ తెలియజేశారు.నియోజకవర్గ పర్యటన కు సంబంధించి త్వరలో షెడ్యుల్ ఖరారు చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం తెలుస్తుంది.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

రణస్థలం, మార్చి 19, మేజర్ న్యూస్:

బంటుపల్లి గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో భాగంగా 2023-2024 సంవత్సరమునకు చేసిన పనులను మీద

సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సామాజిక తనిఖీలవారు గుర్తించిన పనులు పై గ్రామ సర్పంచ్ శ్రీమతి రజిని ఎన్ ఈ ఆర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ రజిని మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనుల వలన ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగిస్తున్నారని అలాగే వీటివలన గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, బంటుపల్లి ఎంపీటీసీ టోంపల సంజీవిరావు , నారాయణమ్మ , ఏ పి ఓ శ్రీనివాస రావు , టి ఏ రాజశేఖర్ , సామాజికి బృందం డి ఆర్ పి దొరబాబు , ఫీల్డ్ అసిస్టెంట్ టోంపల అప్పలరాజు మరియు గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థను అటకెక్కించేసిన కూటమి ప్రభుత్వం..

● లక్షలాది కుటుంబాలు రోడ్లపాలు... ● నమ్మించి నట్టేట ముంచడంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా ....

● ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 10000 వేతనంతో గడచిన 10నెలలు వేతనం చెల్లించాలి... ● మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

పాతపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్

అధికారంలోకి వచ్చేందుకు ఎన్ని అబద్ధాలు చెప్పడానికైనా వెనుకాడని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని మరోసారి నిరూపితమైంది. అధికారం కోసం అలవి కాని హామీలు ఇచ్చి ఇప్పుడు తీర్చలేక ప్రజలను మోసం చేస్తున్నారు. మరోవైపు.. ఎన్నికలకు ముందు వాలంటీర్లపై కపట ప్రేమ చూపించి అధికారంలోకి వచ్చాక.. వారిని నట్టేట ముంచేశారని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు మొదటి నుంచీ వాలంటీర్లపై అక్కస్సు వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం ఎలక్షన్స్ ముందు కపట హామీలతో వాలంటీర్లను మభ్యపెట్టారు. చంద్రబాబు తేనే పూసిన కత్తికి బలైపోయి లక్షలాది మంది వాలంటీర్లు రోడ్డున పడ్డారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలు ఇతర సేవలను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. పెన్షన్ల నుంచి పౌరసరఫర సేవలతో పాటు ఇతర సేవలను ప్రజలకు నేరుగా అందేలా చూసేవాళ్లు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ, వార్డు వాలంటీర్లను నట్టేట ముంచేసారు వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన వాలంటీర్ల వ్యవస్థపై ఏపీ అసెంబ్లీలో, శాసన మండలిలో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్లు అసలు పని చేయడం లేదని అసెంబ్లీలో ఏపీ మంత్రి బాల వీరాంజనేయస్వామి చేసిన కామెంట్స్ విడ్డూరంగా ఉందన్నారు. 2024 సెప్టెంబర్లో వరదలు వచ్చినప్పుడు వాలంటీర్లతో ఎలా డ్యూటీ చేయించారు, వాళ్లకి ఐడీలు ఎలా కొనసాగించారు. ఈ వ్యవస్థ లేకపోతే 2024లో మేనిఫెస్టోలో ఎలా పెట్టారు. ఎన్నికల్లో ఊరూరా తిరిగి వాలంటీర్ల జీతాలు పెంచుతామని ఎలా హామీ ఇచ్చారని ప్రశ్నించారు.10 నెలలు కావస్తున్న వాలంటీర్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమాత్రం మాట్లాడడం లేదన్నారు, అయితే వాలంటీర్స్ అందరిని ఉపాధి పోగొట్టి వాళ్ళ జీవన ఆధారం లేకుండా చేశారన్నారు. వాలంటీర్లకు రూ.10 వేల వేతనం ఇస్తామని ఎన్నికల్లో చెప్పి మోసం చేసి సుమారు 2.60 లక్షల మందిని తొలగించడం అన్యాయమని, వాళ్ళు ఉపాధి కోల్పోయి చాలా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 10000 వేతనంతో పెండింగ్ లో ఉన్న 10నెలలు వేతనం చెల్లించి వాలంటీర్ వ్యవస్థను తీసుకురావాలన్నరు.

బి గోపాలపురం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సహాయ సంచాలకులు..

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 18:

పాడి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్న గాలికుంటు వ్యాధి పట్ల పశు పోషకులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు కోరారు .మండలంలో బి గోపాలపురం గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఒకటో తారీకు నుండి 30వ తారీకు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, నాలుగు మాసాల దాటిన ప్రతి పశువు కూడా టీకా వేస్తున్నట్లు చెప్పారు. నాలుగు మాసాల దూడలకు మళ్లీ ఒక నెల తర్వాత బూస్టర్ డోస్ వేయ నున్నట్లు చెప్పారు . మండలంలో 13200 పశువులకు టీకాల లక్ష్యం కాగా 8 700 పశువులకు ఇప్పటివరకు టీకాలు వేసినట్లు చెప్పారు. మండలంలో నాలుగు టీంలు బృందాలుగా ఏర్పడి ఈ

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ టీకాలు తో పాటు బ్రూసెల్లా వ్యాధి టీకాలు కూడా నాలుగు మాసాలు దాటిన ఆడదూడలకు వేస్తున్నట్లు చెప్పారు. కావున పశుపోషకులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ వ్యాధి ద్వారా వస్తున్న ఆర్థిక నష్టాన్ని నివారించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నిరంజన్, మోహన్, శంకర్, పరమేశ్వరి, ఉత్తమరావు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

ఆల్ పార్టీ నాయకులతో రిటర్నింగ్ అధికారి సమావేశం

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 18:

పాతపట్నం తహశీల్దార్ కార్యాలయంలో ఆల్ పార్టీ నాయకులతో రిటర్నింగ్ అధికారి,జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా సమావేశం నిర్వహించారు.కుటుంబ సభ్యుల ఓటర్ లిస్టు అంతా ఒక చోటు ఉండేటట్లు చేయాలని అన్నీ పార్టీల

నాయకులు ఆయనకు కోరారు.అందుకు జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా ఓటరు లిస్ట్ అంతా సరిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐదు మండలాల తహశీల్దార్లు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అమరజ్యోతి స్కూల్‌లో యాన్యువల్ డే సెలబ్రేషన్స్ ..

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 18:

పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న అమరజ్యోతి పాఠశాలలో మంగళవారం నాడు ప్రైమరీ తరగతులకు ఎన్యువల్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థులు తమ నృత్యాలతో అలరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల విద్యాశాఖ అధికారులు ఎ.గోవిందరావు, సిహెచ్.తిరుమలరావు గవర్నమెంట్ హైస్కూల్ హెడ్మాస్టర్ ఎస్.వైకుంఠరావు,మహేంద్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఆంజినేయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గెంబలి కాంతారావు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ.మురళీకృష్ణ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యులకు శాసనమండలి సభ్యులకు జరుగుతున్న క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్..

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 18:

విజయవాడ మున్సిపల్ స్టేడియం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ క్రీడా పోటీల్లో సహచార శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఫోటో సెషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 18:

ఏపీ అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్‌లో

పాల్గొన్న ఎమ్మెల్యే: ఎన్ ఈ ఆర్

రణస్థలం, మార్చి 19, మేజర్ న్యూస్:

విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలలో సహచర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో కలిసి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం యాత్ర ఉత్సవాలు

సారవకోట, మార్చ్ 18, మేజర్ న్యూస్:

గుంపాడు గ్రామంలో ఉన్న సురే మల్లేశ్వర స్వామి ఆలయం 28వ యాత్ర మహోత్సవాలు నేటి నుండి బుధ గురు శుక్రవారంమూడు రోజులు కొనసాగుతాయి ప్రత్యేక పూజలు పురోహితులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు రాత్రులు కళాకారులచే సాంస్కృతిక సాంఘిక నాటక రంగ కళా ప్రదర్శనలు మొదటి రోజు శివ భాగవతం మూడవరోజు మెగా ఈవెంట్స్ డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు ప్రదర్శిస్తారు ఆలయం కు విద్యుత్ అలంకరణలతో ప్రదర్శించుచున్నారు రెండవ రోజు రాత్రి భక్తి భజనలతో భజన బృందాలు చే నిర్వహిస్తారు శుక్రవారం స్వామివారి చక్రతీర్థ సనాలు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు కార్యక్రమాలు స్థానిక మాజీ సర్పంచ్ కత్తిరి వెంకటరమణ ఆలయ కమిటీ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

టిడిపిలో చేరిన కొత్తూరు మండల

వైసీపీ నాయకులు..

పాతపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్

రెడ్డి శాంతి నిరంకుశ వైఖరితోనే పార్టీని వీడాల్సి వచ్చింది..స్థానికుడు,సామాన్యుడు,సేవా తత్పరుడైన ఎమ్మెల్యే ఎంజీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం..పార్టీలో చేరిన వారిని పసుపు ఖండువాలతో సాదరంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఎంజీఆర్.. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిరంకుశ వైఖరి తోపాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు,స్థానికుడు, సమాన్యుడు, సేవా తత్పరుడైన ఎమ్మెల్యే ఎంజీఆర్ పనితీరుపై నమ్మకంతో వైసీపీని వీడి

తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు కొత్తూరు మండల మాజీ వ్యవసాయ కమిటీ అధ్యక్షులు గోగుల వరప్రసాద్ నాయుడు తెలిపారు ఈరోజు విజయవాడలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు సమక్షంలో పాపారావు మాజీ ఎంపీటీసీ కుంచాల నూకరాజు,కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు,పాపారావు సర్పంచ్ ప్రతినిధి కుంచాల తవిటి నాయుడు,వార్డు సభ్యులు నారాయణరావు,కొమనాపల్లి హేమంత్ కుమార్,మూకాళ్ళ జనార్ధన,కొల్లి శంకరరావు తదితరులతో కలిసి పార్టీలో చేరారు,పార్టీలో చేరిన వారిని తెలుగుదేశం పార్టీ ఖండువాలతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గానికి ముఖ్యంగా కొత్తూరు మండలంకు కీర్తిశేషులు గోగుల చల్లంనాయుడు చేసిన సేవలు ఎనలేనివని తన కుమారుడు సోదర సమానుడు వరప్రసాద్ నాయుడు టిడిపిలో చేరడం ఆనందంతో పాటు పార్టీ మరింత బలోపేతమైందని తెలిపారు కార్యక్రమంలో మాతల గాంధీ,అగతముడి మాధవరావు,అగతముడి అరుణ్ బాబు,టోంపల తిరుపతిరావు,చింతాడ కోటి తదితరులు ఉన్నారు..